Regd. No. 1118

సంపుటం 49 సంచిక 235

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

		రూ.	అ.	పై.
సంవత్సరం చందా	...	13	00	
అర సంవత్సరం చందా	...	6	50	
విడి ప్రతి	...			25
భారతి (సాహిత్య మాసపత్రిక)				
సంవత్సరం చందా	...	12	00	
అర సంవత్సరం చందా	...	6	00	
విడి ప్రతి	...	1	00	

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 18-12-1962 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దుచేసే ఉద్దేశమేలేదు

శాసనసభలో ఆబ్కారీ మంత్రి స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 17:

ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్రప్రాంతములో మద్యనిషేధాన్ని రద్దుచేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని నేడు శాసనసభలో మద్యనిషేధశాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ప్రకటించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి ప్రశ్నకు సమాధానము చెప్పుతూ మద్యనిషేధమువలన ఆంధ్ర ప్రాంతములో పాలిటా రు 5,15,65,370 లు ఆదాయం నష్టమైనదని మంత్రి అన్నారు. ఆంధ్రప్రాంతములో మద్యనిషేధము అమలుకు పాలిటా రు 29,90,289 లు ఖర్చు అవుతోందని ఆయన చెప్పారు.

మద్యనిషేధాన్ని తెలంగాణాకు వర్తింపజేస్తే పాలిటా రు 7.95 కోట్లు ఆదాయం నష్టపడుతుందని అంచనావేసినట్లు శ్రీ అప్పారావు అన్నారు.

శ్రీ పి. వి. రమణచేసిన మరో ప్రశ్నకు జవాబుచెప్పుతూ మంత్రి ఈ అన్నారు: "1960-61 లో ఆంధ్ర ప్రాంతములో 1,44,590 కేసులు పెట్టబడినవాయని, ఆ సంవత్సరములో అంటే 1960 ఏప్రిల్ నెలనుండి 1961 జనవరి వరకు జరిగినవాటి వివరాలు ఇవ్వడానికి మంత్రి

నెల్లూరు పట్టణ ప్రజారక్షణ సంఘం

నెల్లూరు, డిసెంబరు 16: జిల్లా కలెక్టరు శ్రీ యం. వి. రాజగోపాల్ 25 గురు సభ్యులతో పురపాలకసంఘం ఉపాధ్యక్షులు శ్రీ పేరూరు లక్ష్మణగుప్త అధ్యక్షులుగా నెల్లూరు పట్టణ పౌరరక్షణ సంఘమును ఏర్పాటుచేశారు ఇందులో 22 అనధికారసభ్యులు, 3 గ్గురు అధికారసభ్యులు వున్నారు.

అధికారసభ్యులు: శ్రీ పేరూరు లక్ష్మణగుప్త (అధ్యక్షులు) (శ్రీయుతులు పి. వి. సుబ్బారెడ్డి యం. వి. కృష్ణారెడ్డి, ఆర్. దశరథరామిరెడ్డి, వేగూరు వెంకటప్పయ్య, ఆర్. దేవదాసం, గారం చిన్నయ్య, మహమ్మద్ ఇబ్రహీం, యన్. గోపాలకృష్ణయ్య, పి. బంగారిరెడ్డి, ఎ. మాధవరావు, పి. బాబూరావు, రజాక్‌అలీ, వై. రామమూర్తి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, డి. కన్నయ్యచెట్టి, యన్. శ్రీ రామ మూర్తి, ఖాజా మొహియుద్దీన్, ఎస్. చంగల్రాయచెట్టి, సేవా సమాజము కార్యదర్శిని శ్రీమతి పి. సుశీలాదేవి, శ్రీ కొట్ట ఆదిశేషయ్య.

అధికారసభ్యులు: రిసిస్యూడివిజనల్ ఆఫీసరు, నెల్లూరు; పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటు, మునిసిపల్ కమిషనర్ శ్రీ జి. నరసింహస్వామి,

ఆసియాలో తీవ్ర సంఘటనలు

మాక్మిలన్ డిగాల్ మంతనాలు

పారిస్, డిసెంబరు 16: ఆసియాలో తీవ్ర సంఘటనలనూ, క్యూబా సంక్షోభానంతర పరిస్థితినీ దృష్టిలోపెట్టుకొని ప్రపంచ పరిస్థితిని తాము సమీక్షించినట్లు బ్రిటన్ ప్రధాని మాక్మిలన్, ఫ్రాన్సు అధ్యక్షులు డిగాల్ నేడిక్కడ విడుదలచేశారు.

రెండురోజుల మంతనాల అనంతరం పనిన ఈ ప్రకటనలో వారు ఇంకా ఇట్లా తెలియజేశారు: పాశ్చాత్యసంకీర్ణ రక్షణ, నిరాయుధీకరణలలో మా అభిప్రాయాలు దాదాపు ఒకటిగా వున్నాయి. [illegible] ప్రపంచ సమస్యలన్నిటి పరిష్కారానికి కొనసాగుతున్న ఉమ్మడి ప్రయత్నాలకు మద్దతు అంగీకరించారు.

సేలంలో ఉక్కుమిల్లు

అడుగున పడినట్లే?

న్యూఢిల్లీ, డిసెంబరు 17: సేలంలో ఉక్కు కర్మాగార నిర్మాణం అడుగున బడినట్లేనని తెలిసింది.

ఈ కర్మాగారానికి ముడిపదార్థాలుగా ఉపయోగపడగలవని అనుకొన్న సేలం ఇనుప ఖనిజం, నైవేలీ లిగ్నయిట్ అందుకు పనికి రావని తూర్పుజర్మనీ, నార్వేలలో జరిపిన పరీక్షలవల్ల తేలిందిట. ఆ తాలూకు నివేదికలు వచ్చాయి.

ముడిపదార్థాల విషయం ఈ విధంగా తేలినా, ఈ కర్మాగారాన్ని నిర్మించాలిసిందే పని ఉక్కుమంత్రి సి. సుబ్రహ్మణ్యం అభిప్రాయ పడ్డారట. సమన్వయమంత్రి టి. టి. కృష్ణమాచారి మాత్రం, ప్రయోజనం అనుమానాస్పదంగా వున్నటువంటి పనిచేయటం, ముఖ్యంగా ఈ అవాంతర పరిస్థితిలో, అనుచితంఅని అభిప్రాయ పడ్డారట. ఏతావతా కనీసం ప్రస్తుతానికి ఈ కర్మాగార నిర్మాణ కార్యకలాపం మూలపడినట్లే.

ఓట్లపెట్టెల్లో రు 5 లక్షల నోట్లు

బొంబాయి, డిసెంబరు 16: వైదాదులు క్రమబద్ధీకరణలు పై జయనాకి సీటుగా నేడాది బొంబాయిపౌరులు నేటి ఉదయం 9 గంటలనుంచి సాయంత్రం 5 గంటలవరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లి సీనియర్ లాలట్ పెట్టెల్లో ఓటర్లు [illegible]

[illegible] ఓటర్ల [illegible] పోలింగ్ కేంద్రాలు [illegible] ఓట్ల పెట్టెలలో [illegible] నోట్లు [illegible] ప్రత్యేకంగా కొనసాగుతున్న ఉపఎన్నికలూ అంగీకరించారు.

పశ్చిమజర్మనీ అధ్యక్షుడు శ్రీ లూబ్కేతో నూతనమంత్రులు. ఎడమనుంచి: ఇవాల్డ్ బుచర్, హెర్బర్ట్ వోలిండెర్, లెయినర్ డాహ్రెన్, ఛాన్సలర్ అడినోవర్, అలాయిస్ సీడెర్లాల్, హాన్స్‌వెర్నర్, బ్రూనో హెక్. ...ఐ. పి. ఐ.)

పశ్చిమ పాకిస్తాన్‌లో పెనుతుఫాను: 200 కిలోమీటర్ల వేగంతో గాలి

సముద్రాలలో మూడునౌకలు మునక: ప్రాణనష్టం: నగరాలలో అల్లకల్లోలం

పారిస్, డిసెంబరు 17:

రెండు రోజులుగా పశ్చిమయూరోపా రాజ్యాలు భారీ ఎత్తు తుఫాను గాలులతో బాధపడుతున్నాయి. గాలి గంటకు 200 కిలో మీటర్ల వేగంతో వీస్తోంది.

ఉత్తర సముద్రప్రాంతంలో తుఫాను విలయం ఘోరంగావుంది. ఆదివారంరాత్రి ఈ ప్రాంతంలో జర్మన్ స్కైరిలు "నాటిలస్" ఈ తుఫాను గాలులకు దెబ్బతిని మునిగిపోయింది. అందులోవున్న 24 గురులో ఒక్కరు మాత్రమే బ్రతికారు. ఇంతవరకు 14 మంది శవాలు కన్పించాయి. తక్కినవారి శవాలు ఇంకా కన్పించలేదు.

ఫ్రాన్సులో చేపల బోట్లన్నీ ఒక్కటి మినహా, ఒడ్డు చేరుకున్నాయి. కన్పించకుండా పోయిన పడవలో 7 గురు నావికులు వున్నారు.

బెల్జియం ప్రాంతంలో డొంగ రేడియో నౌక "యేలెన్స్ స్పీగెల్" మునిగిపోయింది.

రోర్డ్రమీద కొట్లు అక్కడ్లాగా గాలికి దొర్లిపోయినాయి. ఇటువంటి సంఘటనలలో పశ్చిమ జర్మనీలో ఒక స్కైరివరు మరణించాడు.

పశ్చిమ పరోపాలో అన్ని పట్టణాలలోను రోడ్లు నాశనమైనట్లు, చెట్లు కూలిపోయినట్లు, విద్యుత్తంత్రులు తెగిపోయినట్లు, ఇళ్ళ కప్పులు ఎగిరిపోయినట్లు, మొత్తంమీద అంతా అల్లకల్లోలంగా వున్నట్లు వార్తలు వస్తున్నాయి. పారిస్‌లో జనరల్ డిగాల్ అధికార భవనంముందు వున్న చెట్టు ఫెళ్లున విరిగి కూలిపోయింది.

పర్వతాలలో గూడా ఈ తుఫాను ఘోరంగా వుంది. చరియలు విరిగిపడి రోడ్లు దెబ్బతిన్నాయి. మార్గాలు మందయినాయి. గ్రామాలు సంబంధాలు లేనివైపోయినాయి.

రేపుగూడా ఈ తుఫాను ఇట్లాగే వుంటుందని, ఇప్పటికన్నా గాలి అధికం అవుతుందని వాతావరణ శాస్త్రజ్ఞులు అంటున్నారు.

లోతు నీటి మత్స్య పరిశ్రమ

న్యూఢిల్లీ, డిసం 16: పెద్ద పెద్ద జలాశయాల్లో లోతు నీటి మత్స్య పరిశ్రమనుఅభివృద్ధిపరచటానికి సమితి అపార వ్యవసాయ సంస్థ నియమించిన ఒక రష్యన్ నిపుణుని పర్యవేక్షణలో చర్యలు తీసుకోబడుతున్నాయనీ, ఆ సమస్యపై హీరాకుడ్ రీజర్వాయర్‌లోను నిజాంసాగర్‌లోను పని సాగుతున్నదనీ కేంద్ర అపారవ్యవసాయశాఖ మంత్రి శ్రీ యన్. కె. పాటిల్ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రస్తుత సమావేశం వాయిదా

హైదరాబాదు, డిసెంబరు 17: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రస్తుత సమావేశం నేటితో సమాప్తమయింది.

ప్రారంభంలో నేడు శాసనసభ వ్యవసాయ సమృద్ధివ్యాపకము బిల్లును సంయుక్త పరిశీలక సంఘానికి రాష్ట్ర సహకారబ్యాంకు (ఏర్పాటు) బిల్లును ప్రాంతీయ సంఘానికి పంపించింది.

సభాపతి, శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు.

శాసనసభ ప్రస్తుత సమావేశం డిసెంబరు 3 నుండి డిసెంబరు 17 వరకు జరిగింది. ఈ సమయంలో చైనా దురాక్రమణను ఖండించి యుద్ధకృషిలో సర్వతోముఖ సహాయానికి నాగ్రహం చేసింది. కీ. శే. ఎం. వెంకటరాజు, మాజీ హైదరాబాదు మంత్రి, కీ. శే. నీ. విజయకుమార విద్యాలంకార్, శాసనసభలోని స్వతంత్ర పార్టీ సభ్యుడు, కీ. శే. ఎ. చిదానందరెడ్డి మృతులకి సభ సానుభూతి ప్రకటించింది.

ప్రస్తుత సమావేశంలో శాసనసభ ఆమోదించిన బిల్లుల్లో ముఖ్యమైనవి అదనపు భూమిపన్ను సవరణబిల్లు. సభ ఆమోదించిన ఇతర బిల్లుల్లో ప్రధానమైనవి ఆంధ్రప్రదేశ్ కౌలుదారీ (ఆంధ్రప్రాంతం) చట్టం, సమైక్య మోటారు వాహనాల పన్నువిధింపు చట్టం, అపర పన్నుల (కంట్రోలు) బిల్లు, ప్రయివేటు అడవుల (సవరణ) సంరక్షణబిల్లు.

సభ రు 6 కోట్లకుపైగా అదనపుపన్ను లను ఆమోదించింది.

దాదాపు 760 ప్రశ్నలకు జవాబులివ్వ

దేశరక్షణకు ఉదారముగా అప్పులివ్వండి

దేశరక్షణ సర్టిఫికెట్లలో మదుపు పెట్టండి

నెహ్రూకు కొలంబో సూచనల సమర్పణ

20 నిమిషాలపాటు ప్రధానితో సింహళ ప్రత్యేకదూత భేటి

న్యూఢిల్లీ, డిసెంబరు 17:

కొలంబోమహాసభ ప్రత్యేకదూత శ్రీ పైరీస్ నేడు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూనుకలుసుకొని చైనా—భారత్ సరిహద్దు వివాదాన్ని గురించి ఆ మహాసభ ఆమోదించిన ప్రతిపాదనలను ఆయనకు అందజేశారు.

ఈ ఇద్దరి సమావేశం భారత విదేశాంగశాఖ కార్యాలయంలో జరిగింది. 20 నిమిషాలపాటు వారిద్దరిమధ్య మంతనాలుగూడా జరిగాయి.

అనంతరం శ్రీ పైరీస్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్‌ని కలుసుకున్నారు.

రేపు ఆయన ఢాకాలోనుండి రంగూన్‌మీదుగా పెకింగ్‌కు బయలుదేరుతున్నారు. డిసెంబర్ 21 నాటికి ఆయన పెకింగ్‌లో వుండగలిగిన తెలుస్తున్నది.

శ్రీ పైరీస్ గతరాత్రి ఢాకాకి చేరుకొన్నారు. విమానాశ్రయంలో ఆయనకు భారత విదేశాంగశాఖ చైనావిభాగం డైరెక్టర్ శ్రీ ఎస్. బి. పీసుస్, సింహళ హైకమిషనర్ సభకు కార్యదర్శి శ్రీ ఎస్. బాలసుబ్రహ్మణ్యం స్వాగతం ఇచ్చారు.

ఆయన తెచ్చిన ప్రతిపాదనలను గురించి ప్రశ్నించగా శ్రీ పైరీస్ ఏమీచెప్పడానికి నిరాకరించారు.

బడ్జాయి. సమాధానాలు యివ్వబడినప్రశ్నలు 689 వుండిపోయినట్టు సభాపతి తెల్పారు. 280 ప్రశ్నలకు జవాబులు సరఫరాయవానికి అందజేయబడ్డాయి. మిగిలిన 400 ప్రశ్నలు ప్రభుత్వంచేత్తి వున్నాయి.

సభకు ఉపయోగపడ్డ పనులు సమర్పించిన సభ్యులు వుండే సభికులాలకు సాయపడిన శ్రీ పి. సుందరయ్య, ఉపనాయకుడు శ్రీ టి. వాగిరెడ్డి, మేనేజర్ జె. పి. క్రాటు లనాయకుడు, శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రస్తుత సమావేశానికి పాటుపడకలేదని సభాపతి అన్నారు. స్వతంత్రపార్టీ నాయకుడు, శ్రీ గొలు అచ్చన్న కూడా పాటుపడకపోయినట్లయితే ప్రస్తుత శాసనసభలో ప్రతికూలమైన నిర్ణయంగానే ఉండేది.

సరిహద్దు సంఘాల వ్యవస్థీకరణ

కాంగ్రెస్ నిర్ణయించినట్లు అధ్యక్షుడు సంజీవయ్య వెల్లడి

శత్రుప్రమాదాన్ని అరికట్టటానికి చర్య

గౌహతి, డిశంబరు 17: ప్రస్తుత అసాధారణ పరిస్థితిని మూలంగా దేశంలో ఉత్పన్నమైన వివిధసమస్యలను వ్యవహరించటానికి సరిహద్దు రాష్ట్రాలన్నిటిలోను సరిహద్దు సంఘాలను ఏర్పాటుచేయాలని కాంగ్రెస్ సంస్థ నిర్ణయించినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య ఇక్కడి ప్రకటించారు.

అంత భారీఎత్తున కాకుండా కొద్దిపాటి కాంగ్రెస్ సమావేశము, ఉత్తరప్రదేశ్, బీహార్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలకాంగ్రెస్ అధ్యక్షుల సమావేశాన్ని అస్సాంలో జరిపించాలని కొందరు సూచించారనీ, యీ సూచనలను పరిశీలించాలనీ కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పారు.

ఏపా ప్రాంతాన్ని అస్సాంలో విలీనం చేయాలన్న అస్సాం ప్రజల అభిలాష హృదయపూర్వకమైనదనీ దీనిని పరిశీలించదగునని గూడా ఆయన అన్నారు.

ఏ విధమైన మార్పులకు యిది సరిఅయిన తరుణం కాదంటూ, కొంతకాలం వేచిఉండాలని ఉత్తర అస్సాంలో నాగాలాండ్ పర్వతప్రజలు [illegible] ఉద్యమాలు జరిగినప్పుడు మీరట ప్రతినిధులు సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య తెలియజేశారు. మనము ఆలోచించే వివిధమైన మార్పులుగూడా ఏపా ప్రజల సాంఘిక, సాంస్కృతిక జీవితాన్ని దెబ్బతీయకుండా చేయబడ్డాయి.

ఉత్తర అస్సాంలోని ప్రజలు అద్భుతమైన మనోనిబ్బరంతో ఉన్నట్టుగా కనుపించిందనీ, వలాంగ్ సంగతిమాత్రం పోయినట్టు తెలిసినతరువాత గూడా ఈశాన్య ప్రాంతంలోని సాదియా ప్రజలు తమ స్వస్థానంనుంచి కదల్లేదనీ ఆయన చెప్పారు.

"ఒకచోట ఒక చితంతుపు లక్ష రూపాయల విలువగల తన యావదాస్తిని, రెండువందల తురాలు బంగారాన్ని రక్షణనిధిని విరాళంగా యివ్వదలచినట్లు లిఖితపూర్వకంగా ఒక పత్రం సమర్పించిందని కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు. ఈ అసాధారణ పరిస్థితి మూలంగా కాంగ్రెస్ సంస్థ ఎన్నికలను నిరవధికంగా వాయిదా వేయటం జరిగిందన్నారు.

అస్సాం ప్రజల ధైర్యసాహసాలకు జోహార్లు అర్పిస్తూ నేటి యీ కష్టపరిస్థితిలో దేశం యావత్తూ వారికి అండగా ఉన్నదని శ్రీ సంజీవయ్య హామీ యిచ్చారు.

నిన్న మధ్యాహ్నం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

రైఫుల్ శిక్షణ

రాష్ట్రప్రభుత్వాలకు అ.భా.కా. సర్క్యులర్

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, డిశంబరు 16: 40 ఏండ్లలో వయస్సుకల కాంగ్రెసువాదులంతా రైఫిల్ శిక్షణ పొందాలి. ఇందుకు అవసరమైన వసతులను పోలీసుశాఖద్వారా ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ అఖిలభారత కాంగ్రెసుసంఘం రాష్ట్రప్రభుత్వాలకు ఒక సర్క్యులర్ పంపిందని అఖిలభారతకాంగ్రెసు కార్యదర్శి శ్రీ జగన్నాథరావు చంద్రికి వేడి క్కడ చెప్పారు.

ప్రతికేంద్రంలో రైఫిల్‌శిక్షణ కాలము 15 రోజులు, అఖిలభారతకాంగ్రెసు దూరాలోచించిన కార్యక్రమానుసారం, శిక్షణ పొందిన కాంగ్రెసువాదుల మొదటి జట్టు డిసెంబర్ 23 వ తేదిన (నేతాజీజన్మదినం) విన్యాసం జరుపుతారని శ్రీ చంద్రికి చెప్పారు.

7 వేలు, తొమ్మిది ఉంగరాలు

రక్షణనిధికి సదాశివపేట ప్రజల విరాళం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 16: సదాశివపేట ప్రజలు రక్షణనిధికి మొన్న బుధవారం నాడు 7 వేల రూపాయలు, 9 ఉంగరాలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు మెదక్‌జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి అధ్యక్షతవహించారు.

సభలో మేజర్ రంగాస్వామి, మెదక్‌జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ బాగారెడ్డి, పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ జయరామరెడ్డి, శ్రీ పి. రాజనరసిమ్మ ఉపన్యసించారు.

అంతకుముందు పట్టణంలో చైనా దురాక్రమణను ఖండిస్తూ ఊరేగింపు జరిగింది.

ఆయుధసామగ్రి నిర్మాణం: పశ్చిమజర్మనీ సహకారం

ప్రధాని నెహ్రూతో క్రుప్ మంతనాలు

న్యూఢిల్లీ, డిశంబరు 17: భారతదేశానికి అవసరమైన రక్షణ సామగ్రి ఉత్పత్తి విషయంలో జర్మన్ సాంకేతిక సహాయాన్ని సమకూర్చడం విషయమై ప్రఖ్యాత జర్మన్ పారిశ్రామిక వేత్త శ్రీ ఆల్‌ఫ్రెడ్ క్రుప్ ప్రధానమంత్రితో చర్చించినట్లు తెలుస్తున్నది.

ప్రధానమంత్రితో శ్రీ క్రుప్ సమాలోచనలు అతివిస్తృతమైన సహాయాలకాశాలను, ముఖ్యంగా ఉక్కుపరిశ్రమ అభివృద్ధి అవకాశాలను గురించినట్లు గూడా తెలుస్తున్నది.

ఈ సందర్భంలో ఆయన జర్మనీ యుద్ధ పరిశ్రమను వెనకొల్పడంలో తన అనుభవాన్ని గూడా ప్రధానికి వివరించి చెప్పారట.

ఈ అనుభవాన్ని సాంకేతిక నైపుణ్యాన్ని పశ్చిమ జర్మనీ ఇప్పుడు గొప్పగా వినియోగించుకోవటం లేదు. ఈ క్లిష్టపరిస్థితిలో అని భారతదేశానికి తనమోగాసక్తత్వం పశ్చిమ జర్మనీ సహాయంతో అనేక రకాల రక్షణ సామగ్రిని ఉత్పత్తి చేసుకోగల నీలు భారత్‌కు వుంది" అని ఆయన అన్నారట.

ముఖ్యంగా శ్రీ క్రుప్ ఈ సందర్భంలో వివిధ రకాల బాంబుల నిర్మాణాన్నిగూర్చి మాట్లాడినట్లు తెలియవస్తున్నది. ఇ.పి.ఐ.

ప్లాసీ: ఆచార్య భావేకు దానం

కృష్ణజిల్లా, డిశంబరు 16: ప్రముఖులు సూర్యారావుపేటలో చరిత్రాత్మకమైన యుద్ధం జరిగిన ప్లాసీగ్రామాన్ని ఆగ్రామ ప్రజలు ఆచార్య వినోబాభావేకు దానంచేశారు. ఇది విన్న జరిగింది.

సోవా
సెంట్రిఫ్యూగల్ పంప్‌సెట్లు
అమ్మకమునకు పనిచేస్తూ కావలెనన్న
• నీటి వేగమును కొంచెము కొంచెముగా హెచ్చుచేసి మృదువుగా శాంతపడ్డట్లు తయారింపబడినది.
• శ్రేష్ఠమైన తరము నిమ్మంతై తయారింపబడినది.
• నాణెమైన స్పేర్ పార్ట్స్ వెంటనే దొరుకును.
వివరములకు
సోవా ప్రైవేట్ లిమిటెడ్
కునియముత్తూరు, కోయంబత్తూరు-8.

21/12/62 నుండి
"సామిరంగా! ఇదిన్యాయానికి కాలంకాదు. నాదే ఒక దొంగబ్రతుకు. నాదగ్గరికి వచ్చిపడ్డాడు చిరంజీవి. నాకు జాలేసింది. "చిట్టితమ్ముడు" అని పిలిచేదాన్ని. తరువాత తెలిసింది వాడికి రావలసిన ఆస్తిఖుందుట అది కాజెయ్యాలని వాడిపినతండ్రి చూస్తూ వున్నాడుట మాదొంగల్లోఆయనొక దొర! చిరంజీవిని చంపదలచి ఆపని నాభర్తకేఅప్పజెప్పాడు నాభర్తని ఒక గొర్రెతలకాయ డబ్బుకి ఆశపడ్డ అవసరానికి ఒప్పుకున్నాడు నేనుఏమైనా చిట్టితమ్ముణ్ణి కాపాడుకోవాలనుకున్నాను. చిరంజీవి పినతండ్రినామీద పిస్తోలు పేల్చాడు"
విజయగోపాల్ వారి
చిట్టితమ్ముడు
దర్శకత్వం: తిలక్
పూర్ణా పిక్చర్స్

మంగళూరు గణేశ బీడీ
కార్యాలయము, మైసూరు
ఒక విన్నపము

మా కంపెనీలో తయారైన శ్రేష్ఠమైన మంగళూరు గణేశ్ బీడీలు త్రాగరాదనియు అట్లు త్రాగినవారికి రోగములు వచ్చుననియు కొందరు దుష్టులు ఈమధ్య లేనిపోని దుష్టప్రచారము చేయుచున్నారు. ఇది కేవలము వారు మా బీడీలపైగల కీర్తిని పోగొట్టుటకై చేయుచున్నదే కానీ అందులో ఎలాంటి నిజం లేదని మేము వక్కాణించుచున్నాము. కావున మేము మా కాతాదారులకు, మా అభిమానులకు తెలియజేయడ మేమనగా, పై ప్రచారములో ఏమాత్రము సత్యములేదనియు వాటిని నమ్మవద్దనియు అట్లు ఏదైనా పై ప్రచారములో సత్యమున్నదని తలంచునేనివారికి బహుమానము ఇందు మూలముగా తెలుపుచున్నాము.

కావలెను

ఈ క్రిందిఊళ్ళలో ఆంధ్రపత్రిక, వనిత వారపత్రిక, భోరటులను వాడ్యంతబాధ్యతపై విక్రయించుకొనుటకువ్యాపారస్థులు కావలెను.

ఊరు.	జిల్లా
చాగలమర్రి	కర్నూలు
దువ్వూరు	కడప

మేనేజరు.
ఆంధ్రపత్రిక.

మంచి రహస్యం

ధైర్యమా ద్రవాన్ని, మీ ముఖానికి రుద్ది తుడిచివంతలో అదృశ్యమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును. ముఖంలో ముదిరూపును బోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును ఎండకువస్తే నలుపును, మొటిమలను నమ్మకంగా పోగొట్టును. వెల రూ. 1-75. అన్ని దాపుల్లో దొరుకును.
JANITA PRODUCTS, ELURU. A.P.

సి. వి. డబ్ల్యు. జి., మద్రాసు

118" W.B. లో స్టీల్‌కేజ్ మరియు లో స్టీల్ టబ్బర్ బాక్సి "లేలెండ్ కామెట్" ఫుల్ ఫార్వర్డ్ కంట్రోల్ చేసిక్, వాలుగు సెంబర్ల నిర్మాణం మరియు బిగించు పనికి సి.పి.డబ్ల్యు. డి., రైల్వేస్, ఎంఇఎస్ & లోకల్ పి.డబ్ల్యు.డి. లోని అర్హతగల కంట్రాక్టర్లు వద్దనుండి భారత ప్రెసిడెంటు తరఫున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఎలెక్ట్రికల్) సెంట్రల్ ఎలెక్ట్రికల్ డివిజన్, సి. పి. డబ్ల్యు. డి., మద్రాసు-10 వారిచేత సీలువేసిన టెండర్లు తేది 21-12-62 మ॥ 3 గంటలవరకు అందుకొనబడును. ఈ కంట్రాక్టర్లు తగిన తరగతిచెందిన దాకుమెంటరీ ఎవిడెన్స్ మరియు ఇంకంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్లను దాఖలు చేయవలెను. ఎస్టిమేటు రు. 26,000/- టెండర్లు అదేరోజు తెరువబడును. టెండరు ఫారములు రు. 5/- వంతున 20-12-62 తేదీవరకు అమ్మబడును. ధరావత్తు సొమ్ము (డ్రెజరీ చలానుద్వారా) రు. 650/-
DA 928(13)/62.

ఆంధ్రప్రదేశ్ హైవేసు డిపార్టుమెంటు

చిట్-టెండరు నోటీసు

ది. 9-1-1963 తేది బుధవారము పొయంకాలము 3-00 గంటలవరకు డివిజనలు యింజనీయరు హైవేసు ఎలారువారి ఆఫీసు లో 1963-64 సం॥రం రహదారుల సంరక్షణ పనులకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. అరోజునే సాయంకాలమున 3-15 గం॥లకు టెండర్లు తెరువబడును.

టెండరు షెడ్యూల్సు 26-12-62 నుండి 7-1-63 వరకు ఆఫీసులో ఉంచబడిన [illegible] పేర్కొనబడిన ఖరీదుకు [illegible] పనివేయుకాలములో దరఖాస్తు పెట్టిన [illegible] యివ్వబడును. ఈ సొమ్ము ఎట్టి పరి[illegible] వాపసు యివ్వబడదు. తదితర వివరములు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొనవచ్చును.
(సం) తలత్ షేగ్,
డివిజనల్ యింజనీరు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

హైదరాబాదు-దక్కన్‌లోని రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజి, డేరాడూన్‌నందు బాలురు ప్రవేశించుటకై రాబోవు పరీక్షలు తేది 1963 ఫిబ్రవరి 11,12 తేదిలో సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్, హైదరాబాదు-దక్కన్ వారిచేత జరిపించబడు నని తెలియపర్చడమైనది. ఈపరీక్ష వ్రాతపరీక్షగాను, మౌఖిక పరీక్షగాను రెండుచేరియుండును.

తమ తల్లిదండ్రులు లేక పోషకులు సాధారణముగఆంధ్రప్రదేశమలో నుండినట్టి అభ్యర్థులు దరఖాస్తులను (డూప్లికేటులో) నిర్ణీత ఫారములమీద సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాదు, దక్కన్‌వారికి తేది 1963 జనవరి 15 లోగా పంపవలెను. పిటిట్లో కావలసిన సర్టిఫికేట్లు జతపర్చి పంపవలెను. ఆర్.జి.ఎం.సి.లో ప్రవేశము గోరువారు తేది 1963 జూలై 1కి, 11 సంవత్సరాలకు తక్కువగాకయు, 12 సంవత్సరాలకు మించని వారుగాను వుండవలెను. వయోపరిమితులలో సడలింపులులేవు. షెడ్యూల్డు కులము మరియు షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులకు సంవత్సరపు ఫీజు రూ. 1500/- బదులు రూ.750/-ఛార్జీలు తగ్గింపు చేయబడును.

దరఖాస్తు ఫారములు, ప్రెస్పెనింగు కోర్సు, ప్రశ్నలనమూనా కాగితములు వగైరాలకు, సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్, కాంబాగ్, హైదరాబాదు-దక్కన్ వారికి దరఖాస్తువేసి పొందవచ్చును.

రైల్వేనర్సింగ్ కమిషన్ మద్రాసు

ఎంప్లాయిమెంటు నోటీసు
నెం. 14/62/115

సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ డివిజను యందు యీ దిగువతెలిపిన కేటగిరీలకు దరఖాస్తులు అందుకొనబడును.

గ్రూప్ 'ఎ'

1. ప్రొబేషనరీ గార్డు-జీతం స్కేలు రు. 130-225 (3 నెలల శిక్షణకాలమందు స్టైపెండుక్రింద నెలకు రు. 130/-) 13 ఖాళీలు (షెడ్యూల్డు కులమువారికి 2 ఖాళీలును, షెడ్యూల్డు తెగలవారికి 1 ఖాళీయు రిజర్వుచేయబడును.) వయస్సు 18-25 సం॥ల మధ్య. చూపు: అద్దాలులేక సాధారణము. శారీరక షరతులు: అభ్యర్థులు మంచి నేర్పు, తెలివిగలవారై హుషారుగా నుండవలెను. క్రీడలయందు నేర్పరులుగానుండవలెను.

2. ప్రొబేషనరీ ట్రైన్ క్లార్కు-జీతం స్కేలు రు.110-180 (2 నెలల శిక్షణకాలమందునెలకు స్టైపెండుక్రింద రు.110/-) 19 ఖాళీలు (షెడ్యూల్డు కులమునకు 2 ఖాళీలును, షెడ్యూల్డు తెగలకు ఒకఖాళీయు రిజర్వుచేయబడును.) వయస్సు: 18-22 సం॥ల మధ్య. చూపు: అద్దాలులేక సాధారణము.

గ్రూప్ 'బి'

3. శిక్షణకాని అభ్యర్థులు (కమర్షియల్ గుమాస్తా)-జీతం స్కేలు రు.110-200 (శిక్షణకాలమగు 3 నెలలో నెలకు రు. 60/- స్టైపెండు ఇవ్వబడును. ఇది మార్పులకు లోనైయుండును.) 60 ఖాళీలు (షెడ్యూల్డు కులములవారికి 6 ఖాళీలును, షెడ్యూల్డు తెగలకు 3 ఖాళీలును రిజర్వు చేయబడును.) వయస్సు: 18-22 సం॥ల మధ్య. ఇతర షరతులు: లెఖలలో నేర్పరులై యున్నచో శ్రేయస్సు. ఎన్నుకొనబడిన అభ్యర్థులు రొఖ్ఖ సెక్యూరిటీక్రింద రు. 300 చెల్లించవలెను.

4. ఆఫీసు గుమాస్తాలు-జీతం స్కేలు రు. 110-180. 508 ఖాళీలు (66 ఖాళీలు షెడ్యూల్డు కులములకు, 36 ఖాళీలు షెడ్యూల్డు తెగలకు రిజర్వు చేయబడును. వయస్సు: 18-22 సం॥ల మధ్య. స్త్రీలు గూడ సమాన అర్హులుగాన వారుకూడ దరఖాస్తు చేయవచ్చును.

2. పై కేటగిరీలో ఖాళీలసంఖ్య తాత్కాలికమైనవి. ఇవి అవసరములనుబట్టి మారుచుండవచ్చును.

3. (ఏ) పై కేటగిరీల కన్నింటికి అర్హతలు: మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత లేక దానికిసమానమైన పరీక్ష (కాలేజి కోర్సులకు మరియు/లేక పబ్లిక్ సర్వీసు నకు అర్హత.) (బి) వయస్సు: పై కేటగిరీ కన్నింటికి నిర్ణయించబడిన వయోపరిమితి 1-1-63 తేదీతో సరిపోలుకొనవలెను.

4. వయోపరిమితుల సడలింపు: (a) షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగల అభ్యర్థులకునున్నా ఇండియాలోని పూర్వపు ఫ్రెంచి స్థావరములయందు ప్రెంచి భాషలో విద్య నేర్చుకొన్న వారికిన్ని పై వయోపరిమితి అలుదు ఏండ్ల వరకు సడలింపబడును. (b) రిజర్వున్నులకున్ను మరియు సినిమైన పాకిస్థాన్ కాందిశీకులకున్ను మరియు స్వదేశులు కానట్టి జమ్మూ-కాశ్మీర్ ప్రాంతీయులకున్ను 40 యేండ్లవరకు (c) యుద్ధములో పనిచేసిన అభ్యర్థులకు వారి యుద్ధకాలపు సర్వీసు మరియు అటుపైన చేసిన మిలిటరీ సర్వీసు వారి వయస్సునుండి తగ్గింపబడును. ఇట్టివారు యుద్ధంలో తాము పనిచేసిన సర్వీసులను రుజువుపరచుచూ గజిటెడ్ ఆఫీసరు లేక మేజస్ట్రేటువారిచే దాఖలుచేయబడిన సర్టిఫికేట్లు పంపవలయును. (d) ఇండియా పౌరులుగా వుంటూ సిలోన్‌నుండి వచ్చిన వారికి, సిలోన్‌లోని ఇండియా హైకమిషనర్ వారివద్ద పొందిన సర్టిఫికేటు దాఖలుపర్చిన 3 యేండ్లు సడలింపబడును. (e) పనిచేయుచున్న III, IV తరగతి రైల్వే పనివారలకు క్యాజువల్ లేబరర్లు మినహా, అమల్లోనున్న ఆర్డర్లు వర్తింపబడును. (వయోపరిమితి పై చెప్పిముగా లేక మరేవిధముగానైనా తగ్గింపునకు అర్హతగల అభ్యర్థులు దరఖాస్తు ఫారమందలి మొదటి పేజీలో వయస్సు కెదురుగ తమ క్లెయిములను తెల్పవలెను.)

5. ఎన్నుకొనబడిన అభ్యర్థులందరు రైల్వే వారిచే నిర్ణయింపబడే ప్రదేశములో శిక్షణ పొందవలెను. ఈ శిక్షణానంతరము డిపార్టుమెంటు వారిచే నిర్ణయింపబడే పరీక్షలందు ఉత్తీర్ణతనుబట్టి వీరిని ఉద్యోగములో పుంచుకొనే విషయము ఆలోచింపబడును.

6. శిక్షణకు యెన్నుకొనబడిన అభ్యర్థుల విషయములో, నదరు డ్రెజరీ అభ్యర్థులు తమకు శక్తికిమించిన సందర్భాలలో తప్ప, ప్రెయినింగునుండి విరమించుకోబడనివ్వరు. శిక్షణానంతరము ఉద్యోగములకు ఎన్నుకొనబడి, రైల్వే అడ్మినిస్ట్రేషను కోరినచో, రైల్వే అడ్మినిస్ట్రేషనులో కనీసము 5 యేండ్లవరకు పనిచేయ అంగీకరించవలసియుండును. ఈ షరతులను అన్నిగాని, కొన్నిగాని పాటించనియెడల, శిక్షణ పొందువారు ప్రభుత్వమునుండి తాము పొందిన సొమ్ముసంతయు వాపసుచేయవలెను. మరియు శిక్షణ ఖర్చులంతయు ప్రభుత్వము నిర్ణయించుచొప్పున చెల్లించవలెను. శిక్షణ పొందు ప్రతి అభ్యర్థియు శిక్షణకు ముందుగా తాను కైండింగు అగుటకు ఒక ఇన్‌డెమ్నిటీ బాండుపైన, వ్రాసి యివ్వవలెను. మరియు శిక్షణ పూర్తిచేయక షరతులను అన్నింటిని గాని కొన్నింటినిగాని నెరవేర్చనిచో ఆ అభ్యర్థికి గాను శిక్షణ కాలములో యివ్వబడిన శిక్షణ ఖర్చులు వాపసు చేయుటకు జాయింటుగాను మరియు విడిగా ఒక సెక్యూరిటీ వ్రాసి యివ్వవలెను.

7. (i) దరఖాస్తు ఫారం: దరఖాస్తు రైల్వే సర్వీసు కమిషన్స్ నిర్ణయించిన యే ఫారములోనైనా వ్రాసి పంపవలెను. ఇది ముఖ్యమైన రైల్వే స్టేషనులలో రు. 1/- చెల్లించి (షెడ్యూలుకులము/షెడ్యూలుతెగలవారు, కాందిశీకులు 25 న.పై॥ మాత్రం చెల్లింపవలెను.) స్వయంగా పొందవచ్చును. మద్రాసులోని యీ కమిషన్ ఆఫీసులో దరఖాస్తు ఫారములు స్టాకు చేసి అమ్మబడవు. కావున అభ్యర్థులు ఫారములకై యీ కమిషన్ ఆఫీసునకు వ్రాయకూడదు.

(ii) కేటగరీల యెన్నుకొనుట: అభ్యర్థి 'ఎ', 'బి' గ్రూపులలో దేనికైన ఒక దానికిగాని లేక రెంటికిగాని దరఖాస్తు చేయవచ్చును. మరియు 'ఎ'లోని కేటగరీలలో ఒకటినిగాని రెంటినిగాని యెంచుకొని వరుసక్రమం తెలుపవలెను. దీనికితోడు అభ్యర్థి (గ్రూప్ 'బి' లో ఒకేఒక కేటగరీ యెన్నుకొనవచ్చును. దరఖాస్తుయొక్క మొదటిపేజీ పైభాగమున అభ్యర్థి అతడు/ఆమె స్వస్థముగా తాము ఎన్నుకొనిన గ్రూపులు, కేటగరీలు, సదరు గ్రూపులు కోరుకొనే వరుసక్రమము తెలుపవలెను. దరఖాస్తుయొక్క మొదటిపేజీలో చాలినంత స్థలము లేకున్నచో, సదరు వివరములు మరొక కాగితముపై వ్రాసి, సంతకముచేసి, తేదీవేసి మొదటిపేజీకి జంటించవలెను. అభ్యర్థి యెన్ని కేటగరీల ఉద్యోగములు యెన్నుకొన్నను దరఖాస్తుమాత్రము ఒకటిమాత్రమే పంపవలెను.

(iii) ఫోటోగ్రాఫులఅభ్యర్థులుతాము ఇటీవల తీసికొనిన టచ్చిచేయని రెండు పాస్‌పోర్టు సరి నూనాముగల ఫోటోలు తమ సంతకములో జతపర్చి పంపవలెను. అందులో ఫోటోను, దరఖాస్తు ఫారములోని 3-వ పేజీలోని తమ సంతకమునకు యెడమచేతి వైపునవూ మరియొకటి అనెక్చర్ iii లో దీనికై వదలియున్న స్థలమందున్నూ అంటించవలెను. అట్టి అనెక్చర్ లేనిచో, ఒకఖాళీ పావుశాపు కాగితమునకు కుడిచేతివైపున అతికించి, అభ్యర్థియొక్క పేరు, పుట్టినతేదీ వివరించి, పూర్తి సంతకముచేసి, సదరు కాగితమును 3వ పేజీతో పదిలంగా జంటించవలెను.

(vi) కవర్లు: అభ్యర్థులతమదరఖాస్తులకు (ఎ) 15 న. పైసల స్టాంపులుఅంటించిన తమ స్వంతఅడ్రసుగల ఒకకవరు తమ ఆఖరు ఫలితములను తెలియపర్చుటకున్ను (బి)స్టాంపు వేయని 9"×4" పరిమాణముగల స్వంత అడ్రసుగల మరొక కవరు పంపవలెను. దరఖాస్తు ఫారంలో ఉంచబడిన ప్రింటెడ్‌కార్డు/సేవరులో స్టాంపు అతికించ నవసరం లేదు మరియు దానిని భర్తీచేయనక్కరలేదు.

(v) దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరుతేది: దరఖాస్తు పంపే కవరుపై "మాస్-ఎగ్జామ్ C. Rly.-62-63" అని వ్రాసి "సెక్రటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, కెథెడ్రల్‌రోడ్, మద్రాసు-6" వారికి 1963 జనవరి 15-వ తేదీ మంగళవారం సా॥ 5-30 గంటల్లోగా చేరేట్లు పంపవలెను.

(vi) పోటీపరీక్షలు మరియు పైనల్ పరీక్షలు: అన్ని వివరములతో దరఖాస్తుచేసిన, అర్హులైన అభ్యర్థులు అందరు, వ్రాతపరీక్షకు పిలువబడుదురు. ఈ పరీక్షలు, ఒకేమారున తగుమైన కేంద్రములలో జరుపబడును. వ్రాత పరీక్ష మెట్రిక్యులేషన్ స్థాయిలో వుంటూ నాలుగు పరీక్షాపత్రములు కలిగి వుండును. అవగా ఇంగ్లీషు, అరిత్‌మెటిక్, జ్యాగ్రఫీ, జనరల్ నాలెడ్జ్ (ఫిజిక్స్, కెమిస్ట్రీ మినహాయించబడవు.) ఒక్కొక్క పేపరు కాలపరిమితి 45 నిముషాలువుంటూ, ఇంగ్లీషులోనే జవాబులు వ్రాయవలసి వుండును. ఖాళీలను భర్తీచేయుటకు అవసరమగునంతమంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలువబడుదురు. ఆఖరుఎన్నిక అభ్యర్థి వ్రాత పరీక్షలోను, మౌఖిక పరీక్షలోను పొందే విజయమునుబట్టి జరుపబడును. అభ్యర్థులు ఖచ్చితముగా వారి విజయముయొక్క వరుస క్రమము ననుసరించి ఉద్యోగములో నియమింపబడెదరు. ఇతరవిధముల యెవరైనా అర్హులైన ఈ విధానములో మార్పువుండగలదు. ఉద్యోగములన్నియు రైల్వే అడ్మినిస్ట్రేషన్ వారిచే ఇవ్వబడును. వీరు యేడాదిలోపల అవసరమైన శిక్షణకోర్సులనుకూడా ఏర్పాటు చేయగలరు.

(vii) జనరల్: అభ్యర్థులు ఈ సలహాలను మరియు అచ్చువేసిన దరఖాస్తు ఫారమును, జాగ్రత్తగా చదివి, దరఖాస్తు భర్తీ చేయునలెను. దరఖాస్తు (ఎ) సక్రమంగా భర్తీ చేయకున్నను (బి) తప్పులూ, కొట్టివేతలుద్దులు, వగైరాలు వున్నను (సి) రెండు ఫోటోగ్రాఫులు, వయస్సు, అర్హతలు, (కాలేజి కోర్సు/పబ్లిక్ సర్వీసునకు అర్హతలు) లకు తగిన అటెస్టెడ్ కాపీలున్ను, (డి) సలహాల ననుసరించి భర్తీ చేయనివియు దిరాకరింపబడును. పీవిధమైన కాన్వాసింగు చేసికొనినా అభ్యర్థి అనర్హుడు కాగలడు.

ప్రభుత్వ పరీక్షలలో ప్రజలకు వాటాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 4: ప్రభుత్వ పరీక్షలలో ప్రజలకు 25 శాతందాకా వాటాలు ఇవ్వాలన్న ప్రతిపాదన ఆచరణ యోగ్యం కాదని, అందువల్ల ప్రభుత్వం ఆ సూచనను అమోదించదని ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ భగత్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

ప్రభుత్వ పరీక్షలూ వ్యాపార సంస్థలు కౌశల్యకిలాపాల పనితీరు నిపేక్షిక రాజ్యసభలో చర్చ జరుగుతున్న సందర్భంలో ఆయన ఈ ప్రకటన చేశారు.

శ్రీరాంలంగం

రైల్వేస్‌కు బాక్సింగ్ షైల్డ్: మధ్యప్రదేశ్‌కు ద్వితీయస్థానం

జబల్‌పూర్, డిసెంబర్ 16: జాతీయ ముష్టియుద్ధం (బాక్సింగ్) చాంపియన్‌షిప్‌ను రైల్వేస్ నేడిక్కడ సాధించింది.

నేడితరగతులలో జరిగిన పోటీలలో పిడింటి. రైల్వేస్ గెలుచుకున్నది.

మధ్యప్రదేశ్‌కు ద్వితీయస్థానం, మహారాష్ట్రకు తృతీయస్థానం లభించినవి.

పబ్లిసిటీయా కమాండర్ బ్రిగేడియర్ లాచేంద్రసింగ్ బహుమతులు అందజేశారు.

మెక్సికో - న్యూజిలెండ్ పోటీ "డ్రా"

పాలఫాక్స్ ఓటమి

ఆక్లెండ్, డిసెంబర్ 17: డిసెంబర్ 26 వ తేదీనుంచి బ్రిస్బేన్‌లో జరుగబోవు డేవిస్ కప్ టెన్నిస్ ఛాలెంజి (కట్టుకడవటి) రౌండ్‌లో ఆస్ట్రేలియాతో పోటీ చెయ్యనున్న మెక్సికోకు, న్యూజిలెండ్‌కు నేడిక్కడ అనధికార "టెస్ట్" పోటీ జరుగగా ఉభయులు చెరి ఒక మ్యాచి గెలుచుకొని సమవుజ్జీ అయినారు.

స్కోరు: ఐ. వై. క్రాపాడ్‌డ్ (న్యూజిలెండ్): అంటాని యోపాంఫాస్ (మెక్సికో) 10-8, 14-12, 5-7, 6-3 గేములు. ఇది రెండున్నర గంటలసేపు సాగింది.

రాఫెల్ ఒబూనా (మెక్సికో మేటి ఆటగాడు): ఎల్. ఎ. గ్రెగార్డ్ (న్యూజిలెండ్) 6-1, 4-6, 3-6, 6-4, 7-5 చివరి సెట్‌లో గెలార్డ్ సర్విస్ జరుగుతుండగా 4-5 గేములతో వెనుకపడివున్న ఒబూనా తెల్పరిల్లి గెలుచుకొనడం విశేషం.

రాజధాని ఉద్యోగుల బాడ్మింటన్ పోటీలు

సెంట్రల్ రైల్వేస్ విజయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెం 16: ఆకాశవాణి క్లబ్ అధ్వర్యాన అక్కౌంటెంట్ జనరల్ ఆఫీసు రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో జరిగిన కేంద్రప్రభుత్వ ఉద్యోగుల బాల్‌బాడ్మింటన్ (షైట్స్) టోర్నమెంటులో నేడు పైనల్సులో సెంట్రల్ రైల్వే అక్కౌంట్స్ క్లబ్, నిరుటి విజేతలైన సెంట్రల్ రైల్వే డివిజనల్ ఆఫీస్ టీమును 29-26,12-29 29-19 పాయింట్లతో ఓడించింది.

హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రం ఇంజినీర్ శ్రీ ఎస్. ఎం. వరదరాజన్ బహుమతులు అందజేశారు.

పాకిస్తాన్‌కు చైనా ఫుట్ బాల్ జట్టు

జనవరిలో రాక

కరాచీ, డిసెం 16: మేటి చైనీస్ ఫుట్ బాల్ జట్టును పాకిస్తాన్‌కు పంపడానికి చైనా ఫుట్‌బాల్ సంస్థ చేసిన సూచనను పాకిస్తాన్ ఫుట్‌బాల్ నమ్యా అమోదించినట్లు తెలుస్తున్నది.

జనవరి మధ్యలో చైనీస్ ఆటగాళ్ళు పాకిస్తాన్‌కు రావచ్చు.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, డిసెంబర్ 15: ప్రణాళికలు, పంచాయతీరాజ్యము మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి డిసెంబరు 19 వ తాండూరువెళ్లి 21 కి తిరిగివస్తారు. 23 వ తేదీన మోమిన్‌పేట వెళ్లి అమర్నాథు తిరిగి వస్తారు.

కిరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి 17 వ తేదీన ఉప్పర్ వెడతారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ డాము, కొత్తగూడెం, భద్రాచలం, కూనవరం, పోలవరం, నిడదవోలు, గొపాలపురంవెళ్లి 22 తేదీన రాజధాని చేరుకుంటారు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, డిశంబర్ 17:

వెండి రెడి	రు. 212.70
బంగారం	రు. 115.00
నవస్‌రెడి	రు. 83.50

బంగారం వాయిదా వ్యాపారం నిషేధించబడినది.

ఛార్లెస్ లాటన్ మృతి

హాలీవుడ్, డిసెంబరు 16: ప్రపంచ ఖ్యాతిగాంచిన హాలీవుడ్ సినీనటుడు ఛార్లెస్ లాటన్ నిన్న శాశ్వతంగా కన్నుమూశారు. వీరి వయస్సు 63 ఏండ్లు. పుట్టుకతోనున్న వ్యాధితో కొన్నాళ్ళుగా బాధపడుతూనున్నారు. రెండు వారాల క్రితమే ఆస్పత్రినుంచి విడుదలైనారు. కొద్దిరోజులనుంచి స్మారకం తప్పిపున్నారు. నిన్ననే మరణించారు.

శ్రీ లాటన్ జన్మస్థలం బ్రిటిష్ జాతీయులు, 1899 జూలై 1 న జన్మించారు. రాయల్ అకాడమీ ఆఫ్ డ్రమెటిక్ ఆర్ట్‌లో ఆనర్సు పట్టభద్రులైనారు. ఇంగ్లీషు రంగస్థలంపై విజయవంతంగా చాలా నాటకాలు ప్రదర్శించారు. తమ 30వ ఏట సినిమారంగంలో ప్రవేశించారు. యంగ్ బెస్, సలోమి, పోబ్స్ భాయిస్, స్పార్టాకస్, విట్నెస్ ఫర్ ది ప్రాసిక్యూషన్, వంటి పెద్ద చిత్రాలలో ప్రముఖపాత్రలు అత్యంత ప్రతిభావంతంగా పోషించారు. హంచ్‌బ్యాక్ ఆఫ్ నాటర్‌డాక్, ది స్ట్రయిటెస్ట్ రైఫ్ ఆఫ్ హెన్రీ ది ఎయిత్; మ్యూటినీ ఆన్ ది బవుంటీ, చిత్రాలలో వీరి నటనకు అంతర్జాతీయ ఖ్యాతి లభించింది.

"అడ్వయిజ్ అండ్ కన్సెంట్" అనే చిత్రంలో చివరిసారిగా నటించారు.

శ్రీ లాటన్ 1929 లో ఎలియా లాంఛెస్టర్‌ను వివాహం చేసుకున్నారు. 1950 లో అమెరికన్ పౌరసత్వం పొందారు. అంతిమ ఘడియలలో భార్య, సోదరుడు శ్రీ ఫ్రాంక్ (బిటన్‌లో ఒక హోటల్ యజమాని) వారి ప్రక్కనే వున్నారు.

హత్యానేరంలో మరణశిక్షలు

హైదరాబాద్, డిసెంబరు 14: కర్నూలు సెషన్సు జడ్జీ బోయ వలిగంలోడు, బోయ వలిగనుమోడు అనేవారికి విధించిన మరణశిక్షను, మరో నలుగురు నేరస్థులకువిధించిన జైలు శిక్షను కలు వేసి నేరస్థులందరినీ విడుదలచేస్తూ 13 వ తేదీన హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ నరసింహం తీర్పు ఇచ్చారు.

ప్రాసిక్యూషన్ కథనమేమనగ "అయిదవ నేరస్థుడు బోయతలని కేశన్న, మొగుడుని విడిచిపెట్టి కందేవాతి గ్రామంలో తండ్రి తదగ్గర ఉంటున్న లక్ష్మమ్మతో సంబంధం పెట్టుకున్నాడు. ఆమె భర్త వచ్చి తనతోవచ్చి కాపరము చేయవలసిందిగా అడిగాడు. ఆమె నిరాకరించినందున ఆమెతండ్రి పరిహారము క్రింద రు. 300 లు ఆమె భర్తకు ఇవ్వవలసి వచ్చింది. లక్ష్మమ్మతో అక్రమ సంబంధము పెట్టుకొని, ఆమెను ఉంచుకుంటున్న అయిదవ నేరస్థుడు పరిహారము చెల్లింపడానికి నిరాకరించాడు. భర్తకు పరిహారము ఇవ్వకుండా లక్ష్మమ్మను ఉంచుకుంటున్నందును దేశన్నగారి ఎర్రన్న అయిదవ నేరస్థుని చీవాట్లు పెట్టాడు. ఈ సందర్భంలో అయిదవ నేరస్థుడు ఎర్రన్నకు పోట్లు జరిగింది. తత్ఫలితము నేరస్థులు ఆరుగురు కలిసి 1962 జనవరి 22 వ ఎర్రన్నను కొట్టిచంపారు.

"ప్రాసిక్యూషన్ కథనము పైకి బాగా ఉన్నా, లోతుకుపోయిచూస్తే నరిస్థితులను బట్టి పరిశీలిస్తేమ ప్రాసిక్యూషన్ సాక్షులలో చాలామంది సంఘటన జరిగినచోట ఉన్నారా అని, వారు కోర్టులో పూర్తిగా నిజమే చెప్పారా అని అనుమానమునకు ఆస్కారము కనిపిస్తోంది. ఫిర్యాదులోని వివరణ, అనుమానాస్పదముగా ఉన్నాయి. అందులో నేరస్థుల పేర్లు అన్నీ కూడా పేర్కొనలేదు. ప్రాసిక్యూషన్‌వారు సూచించిన హత్యోద్దేశ్యము చాలా దుర్బలముగావుంది" అని చెప్పి న్యాయమూర్తులు నేరస్థులందరినీ విడుదల చేశారు.

అభివృద్ధి బుణాలకు వసూలైన ఎక్కువ మొత్తం

విశాఖజిల్లాలో రు 1 లక్ష 67 వేలు రక్షణనిధికి సమర్పణ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, డిసెంబర్ 17: విశాఖపట్నంజిల్లాలో, ఇదివరలో రాష్ట్రప్రభుత్వం సేకరించిన అభివృద్ధిబుణాలు రెండింటిలో ఎక్కువగా వచ్చిన మొత్తం రు 1 లక్ష 67 వేల పైచిలుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అదేశాలమేరకు జాతీయ రక్షణనిధికి జమ కట్టబడినది. ఎక్కువగా సేకరించబడిన యీ మొత్తం విషయమై జిల్లాలో తలెత్తిన వివాదం యింతటితో సమసిపోయింది. ఎక్కువగా వసూలైన డబ్బు విషయాన్ని కాకినాడలో పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. రామచంద్రరాజు రాష్ట్రప్రభుత్వ దృష్టికి తెచ్చిన సంగతి, ఆ తరువాత యీ విషయం విచారిస్తానని తెలెస్మాలోర్డు ప్రధాన అధ్యక్షులు శ్రీ ఉన్నికృష్ణ శ్రీ రామచంద్రరాజుకు తెల్పిన విషయం పాఠకులకు విదితమే.

కేంద్ర భూమి తనఖా బ్యాంకు

నాయుడుపేట ప్రతినిధి ఎన్నిక

నెల్లూరు, డిసెంబర్ 17: ఆంధ్రప్రదేశ్ కేంద్ర భూమి తనఖాబ్యాంకు అధ్యక్షులుగా వుంటున్న శ్రీ వంగల్లు కోదండరామిరెడ్డి గారు నాయుడుపేట భూమి తనఖా బ్యాంకు మండి ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకుకు ప్రతినిధిగా ఎన్నికైనారు.

కేంద్ర భూమి తనఖాబ్యాంకు సర్వసభ్య సమావేశము ఈనెల 23 వ తేదీన హైదరాబాద్‌లో జరుగనుంది. (స్వ. వి.)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

బుధవారం, డిసెంబరు 19

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ: 6-30 సుప్రభాత్ (విజయవాడనుండి రిలే) 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (భరంగస్వరం, 7-15 నేటివిశేషం 7-20 సంగీత శ్రవణ 7-30 హిందూస్థానీ సంగీతశిక్షణ రాగ్‌బోధ 7-45 లండాదాస్ ఆస్టేజ-అయాల్ 8-15 హ. వా. 8-30 ఎస్. సుబ్బలక్ష్మి 9 ప్రసారసమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు (ప్రసంగం 12-10 ఉన్నతపాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం (స్త్రీల కార్యక్రమం 1-30 లండాదాస్ ఆస్టేజ: అయాల్ 2-00 బి పరె 2-10 ఉ.వా.2-20 బి పరె 2-30 ప్రసార సమాప్తి

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా6-15 కన్నడ శ్రోతలకు 7-15 అదాన్ ప్రదాన్: వైశ్రీ హిం. (ప్రసంగం 7-30 శ్రోతలుకోరిన పాటలు 8-00 నాటిక (విజయవాడనుండి రిలే) 8-30 ముఖ్యాంశాలపై (ప్రసంగం 8-40 వి. బి. కనకదుర్గ వయోలిన్ 8-55 ముఖ్యాంశాలపై చర్చ 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 సుగంధసంగీతం 10-00 మానిక్‌వర్మ: అయాల్ 10-10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ: 6-30 ఎ పరె 7-45 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

8-00 ఎ పరె 9-00 ప్రసారసమాప్తి

(42.02 మీటర్లు)

మ: 11-40 ఎ పరె 12-10 ఎస్. పంకజం 12-30 ఎ పరె నాట్యావరణ సూచన 2-00 ప్రసారసమాప్తి.

60. 12 మీటర్లు

సా: 6-00 ఎ పరె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ పరె 9-15 శాస్త్రీయ సంగీతం జి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం 9-30 ఎ పరె 10-00 సంగీతామృతం రామ్నాథ్ కృష్ణన్ 10-35 ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ: 6-30 శుభోదయం విజయశ్రీ ఎస్. బాలసుబ్రహ్మణ్య 6-35 ప్రసార తరంగి

చైనా పోరాటంలో అంతిమ విజయం భారత్ దే

రాష్ట్రపతి ఉద్ఘాటన : చైనీయులు తరలిపోయేవరకు విశ్రమించరాదని ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16:

చైనాతో పోరాటంలో అంతిమవిజయం భారత్ దే ననడంలో సందేహంలేదని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు స్పష్టీకరించారు.

ఇచ్చటకు పాతికమైళ్ళదూరంలోగల వరలో ఖాదీగ్రామోద్యోగ సమితి నూతన భవనా ప్రారంభోత్సవం జరుపుతూ భారతి భాగంనుంచి చైనీయులు తరలిపోయేవరకు భారత్ తన పోరాటాన్ని కొనసాగించగలదు వారు.

"భారతదేశ గౌరవ ప్రతిష్ఠలను కాపాడు నందుకు భారతప్రజ నిరంతరం కృషిసాగి స్తున్నది. లోగడ వచ్చిన ప్రతిబంధకాలను ధైర్యతరగా పరిష్కరించుకొంటాము.

సంస్కృతి శ్లోకాలను రాధాకృష్ణన్ పండి తులు వక్కాణించి. సాధనసంతులందే ప్రసంచమని, కడెంప దైవంలో విశ్వాసం కలిగివుండి లోకమెంప గౌరవస్వేచ్ఛలను కాపాడుకొనేం కు సర్వసంసిద్ధమై వుండాలని హితవు చెప్పారు.

జాతీయ రక్షణనిధికి కుప్పతిప్పలుగా వస్తున్న నిధులు ప్రజల కర్తవ్య నిర్వహణకు తార్కాణ మన్నారు.

వరలో ఖాదీగ్రామోద్యోగ సమితి జాతీయ బాండ్లరూపేణా 50 వేల రూపాయల పెట్టుబడి చూపింది. రక్షణనిధికి 51,000 రూపాయలమేరకు విరాళ మిచ్చారు.

లఘుపరిశ్రమల పరపతి సౌకర్యం

కేంద్రానికి ఆంధ్ర వాణిజ్య మండలి విజ్ఞప్తి

మద్రాసు, డిసెంబరు 16 : ప్రస్తుతం లఘుపరిశ్రమలకు సమకూర్చబడుతున్న పరపతి సౌకర్యాలు చాలడంలేదని, ఆ సౌకర్యాలను హెచ్చించాలని, జాతీయ అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఈరకం పరిశ్రమలు ఇతోధిక కృషిని జరపాలంటే ఈ పరిశ్రమలకు లభించవలసిన పరపతి సౌకర్యాలను అధికం చెయ్యాలని కోరుతూ ఆంధ్ర వాణిజ్యమండలి రిజర్వు బ్యాంకుకు, కేంద్ర ప్రభుత్వానికి వేరువేరుగా విజ్ఞప్తి చేసింది.

ఈ విజ్ఞప్తులలో ఈ వాణిజ్య మండలి ఇట్లా పేర్కొన్నది: "మామూలు పరిస్థితు లలో కన్నా ఇప్పుడు ఈ పరిశ్రమలకు డబ్బు అవసరం అధికం అవుతున్నది. అందువల్ల ఇప్పుడు ఈ పరిశ్రమలు నానా ఇబ్బందులకు లోనవుతున్నాయి. వడ్డీ వ్యాపారులు వీరిలో ఎక్కువగా డబ్బు పెట్టడానికి సంకోచిస్తున్నారు. పూర్వం తాము ఇచ్చిన అప్పులను వెంటనే చెల్లించవలసిందని కోరుతున్నారు. ఈ కారణంవల్ల ప్రైవేటు వడ్డువ్యాపారుల్ల అల్పజీవులైన అయిపోతున్నది. జాయింట్ స్టాక్ బ్యాంకులు తమకు డిస్కౌంటింగ్ సౌకర్యాలు లభ్యంకాకుండా చేస్తున్నందువల్ల చిన్నతరహా బ్యాంకర్లు, హుండీలను పునరుద్ధరించడం లేదు. జాయింట్ స్టాక్ బ్యాంకులుగూడా కొత్త అప్పులు ఇవ్వడంలేదు.

"అందువల్ల ఈ విషయంలో రిజర్వు బ్యాంకును కదిపి, లఘు పరిశ్రమలకు బ్యాంకులలోను వడ్డీ వ్యాపార సంస్థలలోను తగు మాత్రపు పరపతి లభ్యం అయ్యేట్లు చూడవలసిదని ఈ వాణిజ్యమండలి కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది.

"రక్షణశాఖ వారుగూడా పరపతి పథకులపై లఘు పరిశ్రమలకు ముడిపదార్థాలు సరఫరా చేస్తూవుండాలి.

ఇట్లు పరిశ్రమలకు ప్రభుత్వం తగు కోట్లు రక్షణనిధి పనులు చేయాలని రక్షణ శాఖ ఆధీనపనులలో; ఈ పరిశ్రమలు రెండు, మూడు షిఫ్టులు పనిచేయడంగాని, ఉత్పత్తిని అధికంచేయడంగాని సాధ్యంకాదు." అని వారు పేర్కొన్నారు.

కాంగో కటంగా విలీనం సమస్య

అవసరమైతే పోరాటానికి సమితి సన్నాహం

సమితికార్యాలయం, డిసెంబరు 15: కాంగో లోని కటాంగా వేరుపాటును జనవరినెల మధ్య నాటికల్లా అణచివేయటానికి శ్రీ హామ్మర్‌షోల్డ్ తన ప్రణాళికను సమితి భావిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి వారు తెల్పారు.

ఈ ఉద్దేశంతో అప్పటికి అక్కడ సమితి సైన్యం కటాంగా సేనకంటే అత్యధికంగా వుండేట్లు చూసేందుకు, ప్రధానకార్యదర్శి ఎక్కువ ప్రయత్నిస్తున్నారు. అయితే సంఘ సభ్యులందరూ అందుకే, కటాంగా కాంగోలో విలీనమయ్యేట్లు చూసేందుకు ఈలోపే సైనికచర్యకు పూనుకోవటాన్ని నిరసిస్తున్నారు. అయితే సంఘ సభ్యులు తమ సైన్యాన్ని అక్కడికి పంపటం ఇదివరకే ఉత్తరాలు.

కెంపులు వజ్రాలు దొంగరవాణా

కలకత్తాలో ఇద్దరి నిర్బంధం

కలకత్తా, డిసెంబరు 14: విమానంలో లండనుకు వెడుతున్న ఒక ప్రయాణికునివద్ద నుంచి 15 అపూర్వమైన కెంపులు వజ్రాలు, విలువైన రాళ్ళు స్వాధీనంచేసుకున్నట్లు కస్టమ్స్ అధికారులు నేడు ఇక్కడ చెప్పారు.

ఇవన్నీ భారతదేశానికి దొంగతనంగా రవాణా అయ్యాయని తాము అనుమానిస్తున్నామనీ, వీటి విలువ 2 లక్షలు ఉండవచ్చునని వీరు అన్నారు.

ఆ ప్రయాణికుణ్ణి విన్న డమ్‌డమ్ విమానాశ్రయంలో నిర్బంధించి, నేడు బారక్‌పూర్ స్ట్రీట్ ఎదుట హాజరుపరచారు. అతణ్ణి కస్టడీలో ఉంచవలసిందని మేజిస్ట్రేటు ఆదేశించారు దర్యాప్తు సాగుతోంది.

ఈ సందర్భంలో కలకత్తాలోనే మరొక చోట జరిపిన సోదాలలోనూ ఇలాంటివి కొన్ని వజ్రాలు దొరికినట్లు తెలుస్తోంది. ఇద్దరిని అరెస్టుచేయటంకూడా జరిగిందనీ అధికారులు వివరించారు.

దౌత్యప్రతినిధుల వేగుల పని

అమెరికా ఖండన

వాషింగ్టన్, డిసెంబర్ 16 : మాస్కోలోని అమెరికా రాయబారి కార్యాలయాధికారులు ముగ్గురుగూఢచారిచర్యలుసాగించినట్లుగా సోవియెట్ రష్యాచేసిన ఆరోపణలను అమెరికా విదేశాంగశాఖ ఖండించింది.

రాయబారి కార్యాలయంలోని ఇద్దరు సంబంధాలు, రెండవ కార్యదర్శి వేగుల పనిచేసినట్లు రష్యా ఆరోపించింది. సాంస్కృతిక విషయ సలహాదారుకూడా స్వదేశానికి పంపివేయబడుతున్నాడు.

మొదటి పేర్కొన్న ముగ్గురిని అవాంఛనీయులుగా రష్యనులు ఇంకా ప్రకటించలేదు.

అమెరికా రాయబారినుంచి సమగ్ర వివరణ కోసం ప్రభుత్వం నిరీక్షిస్తున్నది.

రొడీషియా కొత్త ప్రభుత్వం

సాల్స్బరీ, (దక్షిణ రొడీషియా), డిసెంబర్ 16: మతవాద పక్షం రొడీషియన్ ఫ్రంట్ నాయకుడు శ్రీ విన్‌స్టన్‌ఫీల్డ్ నేడు కొత్త ప్రభుత్వం, బహుశా పాలనాధికారంనాడు. ఏర్పాటు చేయబోతున్నట్లు గవర్నర్ ప్రకటించారు.

మొన్న జరిగిన సాధారణ ఎన్నికలలో అధికార పార్టీ తరపున పోటీలుపెట్టిన 35 స్థానాలు గెలుపొందింది. యునైటెడ్ ఫెడరల్ పార్టీకి 29 స్థానాలు దక్కినవి. ఒక్కరు స్వతంత్రుడు కూడా ఎన్నికైనాడు.

అమెరికా అధ్యక్షుని ప్రత్యేక సలహాదారు శ్రీ డీన్ అచిసన్, వెస్టుపాయింట్‌లో జరిగిన 14-వ విద్యార్థి మహాసభలో అమెరికా వ్యవహారాలపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. బ్రిటన్ తన సామ్రాజ్యాన్ని కోల్పోయిన తర్వాత అంతర్జాతీయ వ్యవహారాలలో అది బలహీనమైనపాత్ర నిర్వహిస్తున్నదని శ్రీ అచిసన్ ఈ సభలో చేసిన ప్రకటన బ్రిటన్‌లో తీవ్ర విమర్శలకు గురిఅయింది. —(యు. పి. ఐ.)

దేశరక్షణకు కొత్తపన్నులు

కేంద్ర ఆర్థికమంత్రి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెం 17: చైనా దురాక్రమణ దార్లను తరిమివేయడానికి అవసరమైన ఆర్థిక స్థోమతును సమకూర్చుకొనుటకుగాను కొత్తపన్నుల విధింపు జరుగవచ్చని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీమొరార్జీదేశాయి సూచించారు.

"స్వాతంత్ర్యము అవిభాజ్యమనీ, దేశములో ఏ ప్రాంతానికి ముప్పు వాటిల్లినా దేశము అంతకు ముప్పు సంభవించినట్లేనని, ఇటీవలి సన్నివేశములూచి అందోళన చెందనవసరము లేదని" శ్రీ మురార్జీ చెప్పారు.

ఈ సందర్భమున వారు రెండవ ప్రపంచ యుద్ధకాలంలో బ్రిటన్, తదితర దేశాల స్థితిని ఉదహరించారు.

1963 జనవరి 26 లోగా రు 3శ్రీ కోట్లు రక్షణనిధి పనులు చేయాలని రక్షణ సలహాసంఘం వారు తీర్మానించారు.

సైన్యానికి జనమును సంపుటకు రాష్ట్రాలను సిద్ధముగా వున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎన్. మూర్తి గ్రామీణ స్వర్ణంద పేనాదళము గూర్చి మాట్లాడారు.

ప్రణాళికలమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ వి. బి. రాజు, శ్రీ జయచంద్ లోహియా ఉపన్యసించారు. ధరలను అదుపుచేయడానికి కేంద్రసంఘంతో సన్నిహిత సంబంధమువుండాలని శ్రీ బి. కె. నెహ్రూ చెప్పారు. ఈ సూచనను శ్రీ మురార్జీ హర్షించి, ఆర్థికమంత్రులు మంత్రిత్వాన్ని కలుసుకోవలసిందిగా సూచించారు.

జాతీయ కార్మికకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. జగన్నాథరావు రక్షణనిధికి కార్మికులు రు 9 లక్షలు ఇవ్వదలచినట్లు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో రక్షణప్రదర్శిని తెలిపే చలన చిత్రము డిసెంబరు 27 కు తయారు కానున్నది.

చైనాపై ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ నిశితవిమర్శ

పారిస్, డిసెంబరు 14: వివిధ పార్టీల విధానాల పట్ల చైనా కమ్యూనిస్టు పార్టీ నైతికత కమ్యూనిస్టు ఉద్యమానికే భంగం కలిగించేట్లుగా వున్నదని ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ కేంద్రసంఘం నేటిరాత్రి ఒక తీర్మానం ఆమోదించింది. శాంతియుత సహజీవన సూత్రాన్ని, అంతర్జాతీయ సమస్యలకు సంప్రతింపుల ద్వారా పరిష్కారం వెతకవలసిన ఆవశ్యకతను, చైనా పార్టీ బహిరంగంగానే సవాలు చేసిందని ఆరోపించింది. స్టాలిన్ వ్యక్తి ఆరాధన సిద్ధాంతంపై జరిగే న్యాయమయిన పోరాటాన్ని చైనా పార్టీ సమర్థించడం లేదని, అన్ని పార్టీలు ఆమోదించి వున్న విధానంలోని ముఖ్యాంశాలకు విరుద్ధమైన ప్రకటనలు చేస్తోందని నిందించింది.

రష్యా-యుగస్లోవియాల స్నేహం : టిటో ఆశాభావం

మాస్కో, డిసెంబరు 14: రష్యా - యుగోస్లావియాల మధ్య స్నేహసంబంధాల అభివృద్ధికి జరిగే ప్రయత్నాలు సత్ఫలితాలను, ప్రయోజనాలను, ఇస్తగలవని మార్షల్ టిటో తమ ఆశాభావం వెల్లడించారు. క్రుశ్చేవ్ అభినందనలకు సమాధానంగా టిటో తంతిద్వారా పంపిన ఈ సందేశాన్ని నేడిక్కడ ప్రచురించారు.

శ్రీ టిటో నేడు మాస్కోలో ఒక చేతి గడియారాల ఫ్యాక్టరీని, ఒక బట్టల మిల్లును, సందర్శించారు. శ్రీ క్రుశ్చేవ్‌తో కలసి ఈ వారాంతంలో నేటుకు వెళ్ళగలరని తెలుస్తున్నది. సోమవారంనాడు 'కీవ్'కు బయలుదేరి శుక్రవారంనాడు స్వదేశానికి ప్రయాణమవుతారు.

శత్రువుకు పట్టుబడిన భారత సైనికులు

మొత్తం 1131 మంది: పెకింగ్ ప్రకటన

399 పేర్లతో ఒక జాబితాను ఢిల్లీకి పంపిన చైనా

పెకింగ్, డిసెంబర్ 16 : ఇదివరలో తెల్పిన 927 మందేకాక మరి 204 మంది భారత్ సైనికులు నవంబరు 16 కి ముందే తమకు పట్టుబడినట్లు చైనా నేడు వెల్లడించింది.

ఈ సంగతి పెకింగ్‌లోని భారత రాయబారి కార్యాలయానికీ, భారత రెడ్‌క్రాస్ సంఘానికి తెలియజేయబడినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

భారత యుద్ధఖైదీలలో 399 పేర్లు గల జాబితాను చైనా భారత ప్రభుత్వానికి పంపినట్లు చైనా రెడ్‌క్రాస్ సంఘం భారత రెడ్‌క్రాస్ సంఘానికి తెలియజేసింది. ఈ జాబితాలో ఒక బ్రిగేడ్ జనరల్‌పేరూ, 16 గురు ఇతర సేనాధిపతులపేర్లూ వున్నాయట. మిగతా వారంతా సైనికులు.

భారత రెడ్‌క్రాస్ సంఘం ఈ యుద్ధఖైదీలకు సంబంధించిన 4000 తినుబండారపు పొట్లాలను సమయం, స్థలం నిర్దేశించుకొని స్వీకరిస్తామని కూడా చైనా రెడ్‌క్రాస్ సంఘం తెలిపింది.

పట్టుబడిన సైనికులు వారి కుటుంబాలకు వ్రాసిన లేఖలు వెంటనే పంపటం వీలుకాలేదనీ, నవంబరు 15-నుంచీ టిబెట్టులోని చుంబిలోయనుంచి చైనానుంచి టపాలు స్వీకరించేందుకు భారత్ నిరాకరించటమే ఇందుకు కారణమనీ, ఆ లేఖలను పెకింగ్, రంగూన్‌ల మీదుగా పంపించుతున్నారనీ కూడా ఈ వార్త సూచనలో వుంది.

ఈ నెల 9-న భారత్ చైనాల సరిహద్దు తూర్పుభాగంలోని కైవ్‌కింగ్‌నుంచి లోతిసి పయూంగ్‌కు ఉపసంప్రతమైన చైనా సరిహద్దు ఉపసంరక్షకులు'నిన్నటలూనుంచి ఇంకా వెనక్కి ఉపసంహృతమైనట్లు కూడా నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, డిసెంబరు 16: ఇవాళ ఉదయం రాజభవన్‌లో ఈ క్రిందివారు గవర్నరును, శ్రీమతి రాజకుమారి శ్రీ నాగేశ్‌ను కలుసుకున్నారు: కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీదేశాయి, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, కుమారి అతానంగ్‌శ్కర్, వారి బృందము.

సాయంత్రము గవర్నరు హిమయత్‌నగర్‌లో అడియా ప్రాథమిక పాఠశాల వార్షికక్రీడల శిబిరము ముగింపు వుత్సవానికి అధ్యక్షత వహించారు. శ్రీమతి రాజకుమారి శ్రీ నాగేశ్ బహుమతులను పంచిపెట్టారు.

కాంగ్రెస్ - ప్రజా సోషలిస్టుల మధ్య సంబంధాలు

శ్రీ కె. కె. షా సూచన

పాట్నా, డిసెంబర 16: ఉత్తర ప్రదేశ్‌లో ప్రజాసోషలిస్టులు, సోషలిస్టులు ఐక్యతకు స్థానిక ప్రాముఖ్యము వున్నా కాంగ్రెసు, ప్రజాసోషలిస్టులు సన్నిహితమయ్యే సావకాశము లేక పోలేదని తాము భావిస్తున్నట్లు అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షా నేడు ఇక్కడ చెప్పారు.

అంటే పి. ఎస్. పి. కాంగ్రెసుల విలీనమునకు రాయబారాలు జరుగుతాయనిగాని, గతములో జరిగాయనికాని అర్థముకాదని అన్నారు. చేవివుండి చూడదలచుకున్నామన్నారు అయన.

మద్యనిషేధం ఉంచడమో లేక తొలగించడమో...

త్వరలోనే పైస్థాయిలో నిర్ణయం

(స్వకీయ విలేఖరి) బెంగుళూరు, డిశంబర్ 16:

మద్యనిషేధం రద్దుకు ఏ రాష్ట్రీయాసనసభలయినా ప్రతిపాదనను తెస్తే, మద్యనిషేధం రద్దుకు అనుకూలంగా ఓటుచేసే స్వేచ్ఛ కాంగ్రెసు శాసనసభ్యుల కివ్వబడదు. మద్యనిషేధం రద్దుకు ఎవరు ప్రతిపాదన తెచ్చినా కాంగ్రెసు దానిని గట్టిగా వ్యతిరేకిస్తుంది-అని అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జగన్నాథరావు చంద్రికి నే డిక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

చైనాదురాక్రమణవల్ల దేశంలో ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా మద్యనిషేధాన్ని రద్దుచేయడమా లేక ఉంచడమా అన్నది త్వరలో జాతీయఅభివృద్ధిమండలి, ప్రణాళికా సంఘం స్థాయిలలో నిర్ణయించబడుతుందని తెలిసింది.

ఈ విషయంలో ఒకేవిధమైన విధానాన్ని అనుసరించవలసిందిగా కోరుతూ రాష్ట్రాలన్నిటికి ఒక ఆదేశం జారీచేయబడుతుందని కూడా తెలిసింది.

తెలంగాణా గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

క్రొత్త విస్తరణ పథకాలు మంజూరు

హైదరాబాద్, డిసెం 16 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు, తెలంగాణాలో విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణకు సంబంధించిన దిగువ పథకాలను ఆమోదించి వాటి అంచనా వ్యయాలకు ధనం మంజూరు చేసింది.

అదిలాబాదుజిల్లా కొత్తూరు, వెంకట్రావుపేట గ్రామాలలో 2 పారిశ్రామిక 19 వ్యవసాయక సర్వీసులకూ, 108 ఇండ్లకూ, 36 వీధి దీపాలకు రూ 1,01,800లఅంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తిసరఫరా.

హైదరాబాదు, మెదక్‌జిల్లాలలో తోరమామిడి ఇంకా రెండు ఇతర గ్రామాలలో రూ 2,39,800ల అంచనా వ్యయంతో 7 పారిశ్రామిక, 46 వ్యవసాయక సర్వీసులకూ, 125 గృహాలకు 33 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా, కరీంనగరం జిల్లా గూడూరు3 అంబాల గ్రామాలలో ఒక పారిశ్రామిక, 73 వ్యవసాయక సర్వీసులకూ, 60 ఇండ్లకూ 18 వీధి దీపాలకు రూ. 1,63,620ల అంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా.

ఖమ్మంజిల్లా ఎడవల్లి, మిజ్జుగూడెం గ్రామాలలో రూ. 1,46,650ల అంచనా వ్యయంతో 3 పారిశ్రామిక, 34 వ్యవసాయక సర్వీసులకూ, 120 ఇండ్లకూ, 36 వీధిదీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

ఖమ్మంలో ఒక పారిశ్రామిక సర్వీసుకూ, ఖమ్మం తాలూకా తల్లంపాడు గ్రామంలో 3 పారిశ్రామిక, 42 వ్యవసాయక సర్వీసులకూ, 50 ఇండ్లకూ, 46 వీధిదీపాలకూ, ఒక హెచ్. టి. కనెక్షనుకూ రూ 198300 అంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తిసరఫరా.

ఖమ్మంతాలూకా, తిరుమలాయపాలెం ఇంకా అయిదు ఇతర గ్రామాలలో రూ. 638100ల అంచనా వ్యయంతో ఏడు పారిశ్రామిక, 184 వ్యవసాయక సర్వీసులకు, 237 ఇండ్లకు, 124 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

ఖమ్మం, మధిర తాలూకాలోని వైరా ఇంకా నాలుగు ఇతరగ్రామాలలో 13 పారిశ్రామిక, 57 వ్యవసాయక సర్వీసులకు,298 ఇండ్లకు, 139 వీధిదీపాలకు రు446556 అంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా.

మహబూబ్ నగరం జిల్లా, నిడుగుర్తి, పూటుకూరు గ్రామాలలో రు. 206630 అంచనా ఖర్చుతో 7 పారిశ్రామిక 17 వ్యవసాయక సర్వీసులకు, 288 గృహాలకు, 40 వీధిదీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

మెదక్‌జిల్లా చెరుకుపల్లి ఇంకా 8 ఇతర గ్రామాలలో 20 పారిశ్రామిక, 166 వ్యవసాయక సర్వీసులకు, 590 ఇండ్లకూ,135 వీధిదీపాలకు రూ. 7,63,900ల అంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా.

నల్గొండజిల్లా తిప్పర్తిలోనూ, ఇంకా నాలుగు ఇతర గ్రామాలలోనూ, రు561420 అంచనా వ్యయంతో 5 పారిశ్రామిక సర్వీసులకు, 160 వ్యవసాయక సర్వీసులకు,280 గృహాలకు, 100 వీధిదీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

నిజామాబాదుజిల్లా ముదునూరు పట్టణంలోనూ ఇంకా రెండు ఇతర గ్రామాలలోనూ రూ. 300000ల అంచనావ్యయంతో 16 పారిశ్రామిక సర్వీసులకు, 300 ఇండ్లకు 133 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

కామారెడ్డితాలూకా దోమకొండ తదితర గ్రామాలలో రూ. 346156ల అంచనా వ్యయంతో 4 పారిశ్రామిక, 114 వ్యవసాయక సర్వీసులకూ, 250 ఇండ్లకు 74 వీధిదీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

వరంగల్‌జిల్లా అనంతారం, జమండ్లపల్లి గ్రామాలలో 1 పారిశ్రామిక, 84 వ్యవసాయక వర్సీసులకూ, 55 గృహాలకూ 23 వీధిదీపాలకు రూ. 195600ల అంచనా, వ్యయంతో విద్యుచ్ఛక్తిసరఫరా.

వరంగల్ తాలూకా, తాడికొండ, కొత్తపల్లి గ్రామాలలో 6 పారిశ్రామిక, 40 వ్యవసాయక సర్వీసులకూ, 80 ఇండ్లకూ, 26 వీధిదీపాలకు రూ. 169200ల అంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా.

వరంగల్‌తాలూకా, తిమ్మాపూర్, కొండపర్తి గ్రామాలలో రు 159000ల అంచనా వ్యయంతో 5 పారిశ్రామిక, 30 వ్యవసాయక సర్వీసులకు, 130 ఇండ్లకు 53 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా.

జనగామతాలూకా తొర్రూరు ఇంకా నాలుగు ఇతర గ్రామాలలో 4 పారిశ్రామిక, 98 వ్యవసాయక సర్వీసులకూ, 108 ఇండ్లకూ, 59 వీధిదీపాలకూ రు 331920ల అంచనా వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా.

హైద్రాబాదుజిల్లా, చింతల్లు ఇంకా అయిదు ఇతర గ్రామాలలో 5 పారిశ్రామిక, 150 వ్యవసాయక సర్వీసులకూ 225 ఇండ్లకూ, 10 వీధి దీపాలకూ విద్యుచ్ఛక్తిసరఫరా.

కార్మికుల పాత్ర

బి. ఎస్. మూర్తి ప్రశంస

హైదరాబాదు, డిశంబరు 16 : దేశరక్షణ కృషిలో కార్మికులపాత్రను ప్రశంసిస్తూ శ్రీ బి. ఎస్. మూర్తి ఇచ్చట నారాయణగుడాలో మాట్లాడుతూ, కార్మికులు దేశరక్షణలో ద్వితీయశ్రేణి నిర్మాతలు అని కేంద్ర సమాజనికాసశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి పేర్కొన్నారు.

జాతీయ రక్షణనిధి పనూళ్ళ నిమిత్తం ఇక్కడ నిన్న జరిగిన ఒక సభలో శ్రీ బి. ఎస్. మూర్తి గుడినెల నివానులు రు. 2685-75 లు సమర్పించారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తాలూకు శ్రీ వెంకటస్వామి, రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ నరసింహారావు రాష్ట్రీయ జాతీయ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి శ్రీ జగన్నాథరావు, శ్రీ కె. ఎం. ఖాన్, శ్రీ సుమిత్రాదేవి ప్రభృతులు ఈ సభలో పాల్గొన్నారు. సభకు డా. మేల్కోటే అధ్యక్షత వహించారు.

వర్షంతో పెరిగే వేరుసెనగ పంట

పోటీ కొనసాగింపుకు అనుమతి మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబర్ 16 : 1961-62, 1962-63 (జూలైనుండి జూన్ వరకు) సంవత్సరాలలో వేరుశెనగ పంట విషయంలో ఏటా బహుమతుల పంపిణీకి రు 8400 కన్నా ఎక్కువ వ్యయంకాని పోటీని నిర్వహించే పథకాన్ని కొనసాగించటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

పోటీని రాష్ట్రంలోని 15 జిల్లాలకు వర్షంతో పెరిగే రకం వేరుశెనగపంటకు పరిమితం చేయాలని సంకల్పించారు. ఆ జిల్లాలు 1) శ్రీకాకుళం 2) విశాఖపట్నం 3) పశ్చిమ గోదావరి 4) కృష్ణా (5 గుంటూరు 6) నెల్లూరు 7) చిత్తూరు 8) అనంతపురం 9) కడప 10) కర్నూలు 11) మహబూబ్ నగర్ 12) నల్గొండ 13) వరంగల్లు 14) కరీంనగర్ 15) ఖమ్మం.

ఈ రకం వేరుశెనగ పంటకు మాత్రమే పోటీ నిర్వహింపబడుతుంది. ఇందులో వేరుశెనగ గుత్తులు, మిశ్రమరకాలు కూడా వస్తాయి. మిశ్రమరకానికి ప్రత్యేక నదుపాయాలేవీ కోరకుండా కత్తిలేనిరకంతో సరిసమానంగా చూడటానికి యిష్టపడితే మిశ్రమ పంటల ఉత్పత్తిదార్లు కూడా ఈ పోటీలో పాల్గొనవచ్చును.

భారత్ వాదం స్పష్టమైంది

టాంగన్యికా అధ్యక్షుని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 15 :"భారతదేశం వాదం వాకు ఇప్పుడు విస్పష్టంగా తెలిసింది." అని టాంగన్యికా అధ్యక్షుడు శ్రీ నైరిరి, భారత విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్‌తో చర్చించినమీదట తెలియజేశారు.

శ్రీమతి మీనన్ ప్రస్తుతం తూర్పు ఆఫ్రికా దాజ్యాలలో పర్యటిస్తున్నారు.

ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి శ్రీమతి మీనన్ ఈ 13 వ తేదీన దార్-ఎస్-సలామ్‌లో అధ్యక్షుడు శ్రీ నైరీరిని కలుసుకుని, దేశపాలన సహాయంతో భారత దేశం వాదాన్ని, చైనా ప్రతిపాదనలను తిరస్కరించటానికి గల కారణాలను వివరించారని తెలుస్తోంది. ఈ చర్చలలో ఉపాధ్యక్షుడు శ్రీ రష్షిది కవావా కూడా పాల్గొన్నారు.

చర్చల అనంతరం శ్రీ నైరిరి మాట్లాడుతూ, భారత సరిహద్దులలో అంత పెద్ద పెట్టున పోరాటం జరిగినందుకు ఆశ్చర్యం వెల్లడించారు.

భారత్‌కు యుగోస్లావ్ ఉపాధ్యక్షుని రాక

న్యూఢిల్లీ, డిశంబర్ 14: యుగోస్లావియా ఉపాధ్యక్షుడు శ్రీ ఎడ్వర్డ్ కార్దెల్జ్ డిశంబరు 18 న భారతీకు వస్తున్నారు. 8 రోజుల పాటు భారత్‌లో గడుపుతారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లజీ, మద్రాసు

60 జనరల్ నర్సింగ్ విద్యార్థినులకై సూపరింటెండెంట్ ఇంచార్జ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లజీ, మద్రాసు-36 వారిచేత నీళ్ళు టెండర్లు తేది 24-12-62 మ॥ 3 గంటలవరకు అందుకొనబడును. టెండరు కాపీలు రు. 10/- (తిరిగి ఇవ్వబడదు) చెల్లించి పనిచేయు గంటలో ఏ పని నేయుదినములలోనైనను ఆతని ఆఫీసులో తేది 12-12-62 నుండి పొందనగును.

ప్రతి టెండరులో పాటు ఎర్నెస్టు సొమ్ము డిపాజిట్టు క్రింద రు. 8,360లను, క్రాస్ డిమేండు డ్రాఫ్ట్‌ద్వారా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఇన్‌స్టిట్యూటు ఆఫ్ హెల్త్‌లజీ ప్రాంచి, మద్రాసువారి పేరున, సదరు ఇన్‌స్టిట్యూటుకు చెల్లించునట్లు పంపవలెను. టెండర్లను వాజబను టెండరుదార్లు లేక వారి ప్రతినిధుల యెదుట తేది 24-12-62 మ॥ 3-30 గంటలకు సూపరింటెండింగు ఇంజనీరుగారిచేత తెరువబడును. నిర్ణయించిన తేదీ తర్వాతగాని, ఎర్నెస్టు సొమ్ములేక గాని టెండర్లు వచ్చినచో అంగీకరించబడవు. DA-1057(36)/62.

డాక్టర్ వృత్తి చేయండి!

విశాల కొలంలో ఇంటిలో కూర్చుని బ్యూనర్ ద్వారా మీ గ్రామ వైద్యుడవవి, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. (ప్రాస్పెక్టస్ ఉచితం.

INDIAN HOMOEOPATHIC COLLEGE (APM), JULLUNDUR CITY

టెండరు నోటీసు

కర్నూలు గవర్నమెంటు జనరల్ ఆసుపత్రికి కావలసిన అరూం తదితర సదర్శములు 1-4-63 నుండి 31-3-64 వరకు సప్లయిచేయులుటకు టెండర్లు 1963వ సం. జనవరి 7వ తేది సోమవారము మధ్యాహ్నము 2 గంటలవరకు తీసుకొనబడును. టెండరు ఫారములు పొందగోరువారు ఎవిమిది గ్రూపులకు గ్రూపు ఒకటింటికి రూ. 2/- ప్రకారము గవర్నమెంటు ట్రజరీలో "XXIII హెడ్ క్రింద చలాను కట్టి ఈ దిగువ చిరునామాకు దరఖాస్తు పంపుకొనవలెను. మిగత వివరములు ఆ తదుపరి టెండరు ఫారములతో సహా లభించును.

డి. రాఘవేంద్రరావు, యం.యస్., సూపరింటెండెంటు.

గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి, కర్నూలు.

ఆ దగ్గును తగ్గించుటకు

కాసాబిన్

నమ్మకమైన దగ్గు సిరప్

ఇది రుచికరమైన సిరప్. ఇందు శ్వాసనాళములలోని బాధ తొలగించుటకు, కఫమును పలుచబరుచుటకు, దగ్గు, ఊపిరాడకపోవడము వలని శ్రమను తగ్గించుటకు గల మైన ఔషధములు కలిసియున్నవి.

బెంగాల్ కెమికల్

తయారిదారులు : బొం

గంటల పంచాంగం

శ్రీ శుభకృత్తు సం॥ మార్గశిర బ॥ సప్తమి మంగళవారం 1962 సం॥ డిసెంబరు 18 మంగళవారం మం॥ సప్తమి ప. 3-1; పూర్వాభద్రలు వ. 3-3; వర్జ్యం రా. 11-7 ల 12-55 కు.

బ॥ అష్టమి డిసెంబరు 19 బుధవారం బ॥ అష్టమి సా. 5-27; ఉత్తరభద్రలు సా. 5-55; వర్జ్యం రా 3-21 ల 5-9 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి పేయకుటకి
పరాయణమము పరమధర్మపథము శెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృత్తు సం॥ మార్గశిర బ॥ సప్తమి
మంగళవారం

మొరార్జీ స్పష్టీకరణ

"దగాకోరు యుద్ధ విరమణ ప్రతిపాదనలకు మోసపోయేది లేదు. దుర్మార్గమణతో కాజేసిన భారతభూభాగం పూర్తిగా శత్రు విముక్తమయ్యేవరకూ చైనాతో చర్చలు జరగవు" అని ఆంధ్ర శాసనసభ కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ చేసిన ప్రకటన భారత ప్రజాభిప్రాయానికి ప్రతిధ్వని. ద్రోహబుద్ధితో దుర్మార్గానికి ఒడిగట్టిన చైనా పట్ల ప్రభుత్వం ఏ విధానాన్ని అనుసరించాలని ప్రజలు కోరుతున్నారో సరిగా ఆ విధానాన్నే మొరార్జీ ప్రవచించినందున దేశంలో ప్రతి [illegible] అగిపోయింది కనుక [illegible]గా రాజీపడటం [illegible] 'సోదర' సోషిస్టు దేశాన్ని వెనుక వేసుకుని వస్తూ ఒకవైపు సోవియట్ రష్యా మరోవైపు చైనా పశుబలానికి బెదరిపోతున్న తటస్థ దేశాలు భారత ప్రభుత్వంపై ఎంతో ఒత్తిడి తెస్తున్నవి. ఈ దేశాలు పరిహరించదగ్గ వివాదం పుట్టు పూర్వోత్తరాలను పరిశీలించకుండా, న్యాయా న్యాయాలు తేల్చవలసిన అవసరాన్ని గుర్తించకుండా, దురాక్రమణదారును దురాక్రమణకు గురియైన వారిని ఒకేగాటకట్టి భారత దేశాన్ని అక్రమంగా చర్చలకు బలాత్కరిస్తున్నవి. సరిహద్దు వివాదాలనేగాక, సర్వ అంతర్జాతీయ వివాదాలు సైతం శాంతియుతంగా పరిష్కారం కావాలని ఆదినుంచీ వాదిస్తూ వచ్చిన భారతదేశం ఇప్పుడు చర్చలకు ఎందుకు సమ్మతించడంలేదు అన్న ఆలోచన కూడా లేదు. ఒకవిధంగా సమరంలో శత్రువు ఒత్తిడికన్నా సంప్రదింపులంటూ ఈ మిత్రులు చేస్తున్న ఒత్తిడే మనకు దుస్సహంగా తయారవుతున్నది. ఈ ఒత్తిడికి మనం లొంగామంటే విశాల భారత భూభాగాన్నే కాకుండా భారతీయ ఆత్మగౌరవాన్ని కూడా మనం కోల్పోవడం తథ్యం. ఈ విషయాన్ని మనస్సులో పెట్టుకునే ఎవరినుండి ఎటువంటి తీవ్రమైన ఒత్తిడి వచ్చినా సరే మొత్తబడటంక్కల్ల అని మొరార్జీ స్పష్టం చేశారు.

కొలంబో రాజ్యాల ప్రతిపాదన ఏమైనా సరే అని మన ప్రతిష్టకు భంగకరంగా, మన భూ భాగాలను శత్రువుకు దానమిస్తానేవిగాఉంటే మనం అంగీకరించడం జరగదు. అభిజ్ఞ వర్గాలద్వారా అందుతున్న వార్తల ప్రకారం కొలంబో రాజ్యాలకు మన వాదం అర్థం కాలేదని, వాటి ప్రతిపాదనలు పైవానికు [illegible] ఉన్నవని తెలుస్తోంది. "ఏ మనకు స్పష్టంగా [illegible] న్నవో, అవి వాటికి స్పష్టంగా కన్పించలేదు" అని మొన్న పార్లమెంటులో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూకూడా వ్యాఖ్యానించడాన్నిబట్టి కొలంబో రాజ్యాల కృషి గౌరవప్రదమైన రాజీకి దోహదం కాదని తేలిపోయింది.

చైనా సేనలు ఈశాన్య సరిహద్దు ప్రాంతంనుంచి వెనక్కు తగ్గుతున్నంతమాత్రాన, దురాక్రమణను విరమిస్తున్నాయనే భ్రమకు ఎంతమాత్రం చోటివ్వరాదు.

నీఫాలో చైనా ఆక్రమించుకున్నది 500 చదరపు మైళ్ళు మాత్రమే; కాని లడక్‌లో 14,000 చదరపు మైళ్లు ఆక్రమించుకొన్నారు. నీఫాతో పాటు లడక్‌నుంచి కూడా పూర్తిగా వైదొలగినప్పుడుకాని దురాక్రమణఅంతమైనట్లు కాదు. లడక్ అంతాచైనాఆక్రమణక్రిందఉంచి చర్చలకు ఒప్పుకోడం చైనాకు దాసోహమనడమే అవుతుందని, అలా ఎన్నటికీ జరగదని మొరార్జీ హామీ ఇవ్వడం హర్షించతగ్గ విషయం.

భారత ప్రాదేశిక సుస్థిరత, భారతీయ ఆత్మగౌరవం పునరుద్ధరితం కావాలంటే చైనా సు పూర్తిగా తరిమివేయక తప్పదు. అది వెంటనే సాధ్యంగాకపోవచ్చు. కాని ఆ లక్ష్యం [illegible] పోరాటం సాగించడం [illegible]నా, మనకు మరోమార్గంలేదు. యుద్ధ సన్నాహాలను ఇదివరకటికన్నా ఎన్నోరెట్లు అధికంచేయడమే ఇక కర్తవ్యం. సంఖ్యాబలాన్ని పెంచి, దేశాలనుండి కావలసిన ఆయుధాలు తెప్పించి సైన్యాన్ని సర్వవిధాలా పటిష్ఠంచేయడానికి ప్రభుత్వం కృషిచేస్తోంది. మొరార్జీ అన్నట్లు ఈసారి మళ్ళీ దాడిచేస్తే మనసైన్యం చైనా సైన్యాలను 'నుగ్గునుగ్గు' చేస్తాయి సందేహంలేదు. ఈలోగా యుద్ధసన్నాహాలు పెద్దఎత్తున నిరాఘాటంగా సాగడానికి ప్రజలు ప్రభుత్వంతో సంపూర్ణంగా సహకరించాలి. ఈ యుద్ధాన్ని జయించాలన్న పట్టుదల, ఉత్సాహం ఆంధ్రులలో కూడా ఎక్కువగాఉన్నా, ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే, డబ్బురూపంలో ప్రభుత్వానికి వారిస్తున్న సహాయం అంత గొప్పగాలేదనేఅనాలి. పంజాబ్ వంటి చిన్న రాష్ట్రం సైన్యానికి కావలసిన యోధులను సమకూర్చడమే గాక ఇప్పటికప్పుడే రొక్కం రు 4½ కోట్లు ఎంతో బంగారం విరాళమివ్వగా, వైశాల్యంలోను, జనాభాలోనూ పెద్దదైన ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉండటం బాగాలేదని కేంద్ర ఆర్థికమంత్రి విమర్శించడంలో అర్థం లేకపోలేదు. దేశ స్వాతంత్ర్యంకోసంజరిగిన అన్ని పోరాటాలలో ఆంధ్రులదిముందంజ; వారి త్యాగాలు జగద్విదితమరి ఈనాడు వెనుకబడి వుండటానికి కారణాలేమిటో తెలియదు. వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రం అవడం, పాత కొన్న పంటలనందున డబ్బు మెసలి వుండకపోవచ్చు. ఇకముందైనా ఇటువంటి అప్రతిష్టకు అవకాశమివ్వక ముఖ్యమంత్రి పెట్టుకున్న లక్ష్యం ప్రకారమైనా కనీసం మూడున్నర కోట్లు సమకూర్చగలరనే ఆశిస్తున్నాం.

కాంగోనుంచి భారతసేన వాపస్

ప్రధాని ప్రభృతులతో బ్రిగేడియర్ రిఖ్యీ మంతనాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 17: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి సైనిక సలహాదారు బ్రిగేడియర్ ఇంద్రజిత్ రిఖ్యీ రెండురోజులు ఇక్కడివుండి రాత్రి లిబిగి బయలుదేరి న్యూయార్కు వెళ్లారు.

ఇక్కడవుండగా బ్రిగేడియర్ రిఖ్యీ ప్రధాన మంత్రి నెహ్రూనూ, సైనిక ఉన్నతోద్యోగులనూ కలుసుకొని మాట్లాడారు. రాత్రి పదాతిదళాధిపతి లెఫ్టినెంట్ జనరల్ జె. ఎస్. వాడ్‌తో కలిసి భోజనంచేశారు.

కాంగోలోవున్న 5 వేల భారతసేనను స్వదేశానికి రప్పించే విషయమే వీరు ఇక్కడ చర్చించినట్లు అనుకుంటున్నారు. ఈ తరలింపు అంచెలవారీగా జరుగుతుందనీ, వచ్చే కొద్ది మాసాలలో పూర్తిఅవుతుందనీ కూడా తెలుస్తున్నది.

నేపాల్ రాజ్యాంగం

పంచాయతీ రాజ్యస్థాపన

ఖట్మండూ, డిసెంబర్ 16: 1951 వ సంవత్సరం రాజ్యాంగం స్థానే కొత్త రాజ్యాంగాన్ని మహేంద్రరాజు నేడు అమలుపరిచారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్థానే పంచాయతీ వ్యవస్థ ఇందు మూలంగా అమలులోకి రాగలదు.

సింహాసనంనుంచి చేసిన ప్రకటనలో విద్య, రాజకీయచైతన్యం తగినంత లేనందువల్ల 1951 నాటి రాజ్యాంగం లక్ష్యాలు నెరవేరలేదని, కనుక ఆ రాజ్యాంగం దేశచరిత్రకు సంప్రదాయాలకు కొంత దూరంగా వుందని పేర్కొనబడింది.

దేశపరిపాలనలో ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొనేందుకు వీలుచేసే చతుర్దశ పంచాయతీ వ్యవస్థ యిప్పుడు తలపెట్టబడిందని, జాతీయ పంచాయతీ అన్నింటిలోకి ఉన్నత స్థాయిగనిదని ప్రకటన నెల్లడించింది. ఈ ఉన్నత పంచాయితీకి మాండలిక పంచాయితీ నుంచి, ఇంకా అనేక సంస్థలనుంచి సభ్యులు నిమ్నుకోబడుతారు. మొత్తంసభ్యులలో నూటికి 15 లోపు మందిని రాజా నామినేట్ చేస్తారు.

కార్యనిర్వహణాధికారాలు రాజు పరమై వుంటవి. జాతీయ పంచాయితీనుంచి మంత్రి మండలి ఏర్పాటుచేస్తారు. జాతీయ పంచాయితీ ఏకసభ శాసనమండలిగా వ్యవహరిస్తుంది. జాతీయ పంచాయితీ సభ్యులలో నూటింట రెండువంతులమంది విశ్వాసలేమి ప్రకటిస్తే మంత్రికి పదవీకాలం అయిపోతుంది.

మంత్రిమండలి అధ్యక్షు, ఉపాధ్యక్షులను మహేంద్రరాజు నియమిస్తారు. రాజుచేత నియమితులైన మంత్రులు జాతీయ పంచాయితీకి బాధ్యతవహించి వుంటుంది.

వాక్‌స్వాతంత్ర్యం, ప్రచార స్వాతంత్ర్యం, ఆయుధాలు ధరించకుండా జరిగే సమావేశం, సంచార స్వాతంత్ర్యం, మృతస్వాతంత్ర్యం, ప్రాథమికపు హక్కులుగా పరిగణించబడుతవి.

రాజకీయ సంఘాల నిర్మాణం గురించి రాజ్యాంగం సమీక్షలో లేదు. [illegible] మత, జాతి, కుల [illegible] ప్రాథమిక స్వాతంత్ర్యం [illegible] జాతీయ పంచాయితీ [illegible] వారు కాక 109 మంది [illegible]

హవల్దార్ సరూప్ సింగ్ శౌర్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 16: లడక్‌లో ఒకచోట ఒంటిపాటున ఎంతోమంది చైనా సైనికులతో ఏడుగంటలపేపు నిర్విరామంగా పోరాడి, వారిని నిలదొక్కనిచ్చక ఒక సిరునిగాథ ఇప్పుడు తెలియ వచ్చింది.

అతనిపేరు హవల్‌దార్ సరూప్‌సింగ్. లడక్ స్కౌట్స్ పటాలానికి అతడు రెండవ లచికారి. అక్టోబరు 20 తెల్లవారుజామున హవల్దార్ సరూప్‌సింగ్ 'ఫ్లాట్‌టూన్'పున్న లగ్‌స్థావరానికి సమీపాన వెయ్యిగజాల దూరంలో చైనావారు విశేషంగా చేరి కందకాలు అవలంబించుకొన్నారు. దరిమిలాను ఆ మనస్థావరాన్ని చుట్టుముట్టి, ఉన్నట్టుండి ఫిరంగులు, ఆటోమేటిక్ ఆయుధాలతో చుట్టడి ప్రారంభించారు. సరూప్ సింగ్ మరి ఇద్దరు ఒక కందకంలో వుండి శత్రువులపై కాల్పులకు నిగారు. కొద్దిసేపటికి శత్రువుల కాల్పులకు గురియయి మిగతా ఇద్దరూ వేడికొరిగారు. సరూప్‌సింగ్ తీవ్రంగా గాయపడ్డాడు. కాని అతడు అదేమీ లక్ష్యపెట్టక శత్రువులకు కాల్పులేయ సాగాడు. వాళ్ళు తండాలు తండాలుగా వచ్చిపడుతున్న అతడు [illegible] లేదు. అట్లా 7 గంటలపైచిలుకు [illegible] 4. యోధపరిమితుల [illegible] పైచిలుకు రౌండ్లు కాల్చాడు. అస్త్రావరణలో మిగతా మన సైనికులు సదిమైన్లు వెనుకనున్న మరొక స్థావరానికి తప్పుకొనటానికి అతనిపోరాటం ఉపకరించింది. తుదకు అతడు స్పృహతప్పి పడిపోయాడు. వెనక్కివస్తున్న మనవాళ్ళు అతణ్ణి కూడా తీసుకు వచ్చారు. అతని వంటినిండా తుపాకిగుళ్ళే ఆగాయాలవల్ల అతడు మగ్నాడు మరణించాడు. శత్రువుమీదికి వెళ్లేందుకు సిద్ధంగా వున్నన్నదే అతనిరుది వలుకు కూడా.

కేంద్ర పత్రికాసలహా సంఘం ఏర్పాటు

గోపాలరెడ్డి హర్షం

న్యూఢిల్లీ, డిశంబరు 16: ప్రస్తుత అత్యవసర పరిస్థితి కాలంలో ప్రభుత్వంతో సహకరించడానికి 14 మందితో ఒక కేంద్ర పత్రికాసలహా సంఘాన్ని అఖిలభారత వార్తాపత్రికల సంపాదకుల మహాసభ అధ్యక్షులు శ్రీ సి. కె. భట్టాచార్య ఏర్పాటుచేశారు. శనివారం 10 న మహాసభ స్థాయీ సంఘం ఆమోదించిన తీర్మానానుసారం ఈ ఏర్పాటు జరిగింది. ప్రథమ సమావేశం 19 న తేదీన జరుగుతుంది. దీనికి కన్వీనరు శ్రీ ప్రేం భాటియా.

కేంద్ర సమాచార శాఖామంత్రి శ్రీ గోపాలరెడ్డి ఒక ప్రకటనచేస్తూ ఈ సంఘం విధానమేమన్నా హర్షించారు. భారతీయ పత్రికలు మొదట్నుంచి దేశభక్తిని, ఉత్తమ లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చినవని క్లిష్టసమయాలలో సముచితంగా వ్యవహరించాయని పేర్కొనగలరు. ప్రస్తుత పరిస్థితిలో మరింత శ్రద్ధ, జాగ్రత్త చూపాలని ప్రజల స్థయిర్యాన్ని చెడగొట్టే వార్తలు-కథలు ప్రచారం కానివ్వరాదని హెచ్చరించారు. పత్రికా సంపాదకులు ఈ సమయంలో అనుసరించాల్సిన సంఘారురించి స్పష్టమయిన నిర్ణయాలను రూపొందించగలరన్న ఆశాభావం వెలిబుచ్చారు.

విద్యార్థులకు నిర్బంధ సైనిక శిక్షణ

ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలతో సంప్రదించాలని థేబర్ సూచన

సేవాగ్రాం (వార్ధా), డిశంబర్ 17: విశ్వవిద్యాలయాల్లో నిర్బంధ సైనికశిక్షణను ప్రవేశపెట్టే విషయాన్ని స్వతంత్రసంస్థలైన విశ్వవిద్యాలయాలతో ప్రభుత్వం సంప్రదించాలని మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. థేబర్ సూచించారు.

కేంద్ర విద్యాశాఖ తన బడ్జెట్‌లో 30 శాతం తగ్గించండని అయితే విద్యార్థులకు నిర్బంధ సైనికశిక్షణ ఇవ్వటానికి కొన్నిలక్షలు సుంజూరుచేసిందనినిర్మాణకార్యకర్తలరాంతిదుపోసభ ఆజాదురోజు సమావేశంలో మాట్లాడుతూ శ్రీ థేబర్ తెలియజేశారు.

చైనా భారత సరిహద్దు వివాదాన్ని మధ్యవర్తిత్వంద్వారా గౌరవప్రదము శాంతియుతము అయిన పద్ధతిలో పరిష్కరించుకోటానికి జరిగే సమస్తయత్నాలను బలపరచవలసినవిధిగా యీ సమావేశం ప్రజలకు విజ్ఞప్తిచేసింది.

పరస్పర సంప్రదింపులుగానీ లేదా మధ్యవర్తిత్వ పరిష్కారంగానిలేక మరో ప్రత్యామ్నాయ మార్గమేదీ లేదని ఉద్ఘాటిస్తూ యీ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది: చైనానుగూడా యీ మధ్యవర్తి పరిష్కారానికి ఒడబడేటట్లు చేయాలని యీ తీర్మానం కోరింది.

వివిధ సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరచటానికి యీ సమావేశం పదిమంది సభ్యులుగల ఒక సంఘాన్ని నియమించింది. ఇందులో శ్రీయుతులు జయప్రకాశ్ నారాయణ్, యు. యన్. థేబర్, వైకుంఠలాల్ మెహతా ప్రభృతులు ఉన్నారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 17: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి సైనిక సలహాదారు బ్రిగేడియర్ ఇంద్రజిత్ రిఖ్యీ రెండురోజులు ఇక్కడివుండి రాత్రి లిబిగి బయలుదేరి న్యూయార్కు వెళ్లారు.

ఇక్కడవుండగా బ్రిగేడియర్ రిఖ్యీ ప్రధాన మంత్రి నెహ్రూనూ, సైనిక ఉన్నతోద్యోగులనూ కలుసుకొని మాట్లాడారు. రాత్రి పదాతిదళాధిపతి లెఫ్టినెంట్ జనరల్ జె. ఎస్. వాడ్‌తో కలిసి భోజనంచేశారు.

కాంగోలోవున్న 5 వేల భారతసేనను స్వదేశానికి రప్పించే విషయమే వీరు ఇక్కడ చర్చించినట్లు అనుకుంటున్నారు. ఈ తరలింపు అంచెలవారీగా జరుగుతుందనీ, వచ్చే కొద్ది మాసాలలో పూర్తిఅవుతుందనీ కూడా తెలుస్తున్నది.

హవల్దార్ సరూప్ సింగ్ శౌర్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 16: లడక్‌లో ఒకచోట ఒంటిపాటున ఎంతోమంది చైనా సైనికులతో ఏడుగంటలపేపు నిర్విరామంగా పోరాడి, వారిని నిలదొక్కనిచ్చక ఒక సిరునిగాథ ఇప్పుడు తెలియ వచ్చింది.

అతనిపేరు హవల్‌దార్ సరూప్‌సింగ్. లడక్ స్కౌట్స్ పటాలానికి అతడు రెండవ లచికారి. అక్టోబరు 20 తెల్లవారుజామున హవల్దార్ సరూప్‌సింగ్ 'ఫ్లాట్‌టూన్'పున్న లగ్‌స్థావరానికి సమీపాన వెయ్యిగజాల దూరంలో చైనావారు విశేషంగా చేరి కందకాలు అవలంబించుకొన్నారు. దరిమిలాను ఆ మనస్థావరాన్ని చుట్టుముట్టి, ఉన్నట్టుండి ఫిరంగులు, ఆటోమేటిక్ ఆయుధాలతో చుట్టడి ప్రారంభించారు. సరూప్ సింగ్ మరి ఇద్దరు ఒక కందకంలో వుండి శత్రువులపై కాల్పులకు నిగారు. కొద్దిసేపటికి శత్రువుల కాల్పులకు గురియయి మిగతా ఇద్దరూ వేడికొరిగారు. సరూప్‌సింగ్ తీవ్రంగా గాయపడ్డాడు. కాని అతడు అదేమీ లక్ష్యపెట్టక శత్రువులకు కాల్పులేయ సాగాడు. వాళ్ళు తండాలు తండాలుగా వచ్చిపడుతున్న అతడు [illegible] లేదు. అట్లా 7 గంటలపైచిలుకు [illegible] పైచిలుకు రౌండ్లు కాల్చాడు. అస్త్రావరణలో మిగతా మన సైనికులు సదిమైన్లు వెనుకనున్న మరొక స్థావరానికి తప్పుకొనటానికి అతనిపోరాటం ఉపకరించింది. తుదకు అతడు స్పృహతప్పి పడిపోయాడు. వెనక్కివస్తున్న మనవాళ్ళు అతణ్ణి కూడా తీసుకు వచ్చారు. అతని వంటినిండా తుపాకిగుళ్ళే ఆగాయాలవల్ల అతడు మగ్నాడు మరణించాడు. శత్రువుమీదికి వెళ్లేందుకు సిద్ధంగా వున్నన్నదే అతనిరుది వలుకు కూడా.

కేంద్ర పత్రికాసలహా సంఘం ఏర్పాటు

గోపాలరెడ్డి హర్షం

న్యూఢిల్లీ, డిశంబరు 16: ప్రస్తుత అత్యవసర పరిస్థితి కాలంలో ప్రభుత్వంతో సహకరించడానికి 14 మందితో ఒక కేంద్ర పత్రికాసలహా సంఘాన్ని అఖిలభారత వార్తాపత్రికల సంపాదకుల మహాసభ అధ్యక్షులు శ్రీ సి. కె. భట్టాచార్య ఏర్పాటుచేశారు. శనివారం 10 న మహాసభ స్థాయీ సంఘం ఆమోదించిన తీర్మానానుసారం ఈ ఏర్పాటు జరిగింది. ప్రథమ సమావేశం 19 న తేదీన జరుగుతుంది. దీనికి కన్వీనరు శ్రీ ప్రేం భాటియా.

కేంద్ర సమాచార శాఖామంత్రి శ్రీ గోపాలరెడ్డి ఒక ప్రకటనచేస్తూ ఈ సంఘం విధానమేమన్నా హర్షించారు. భారతీయ పత్రికలు మొదట్నుంచి దేశభక్తిని, ఉత్తమ లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చినవని క్లిష్టసమయాలలో సముచితంగా వ్యవహరించాయని పేర్కొనగలరు. ప్రస్తుత పరిస్థితిలో మరింత శ్రద్ధ, జాగ్రత్త చూపాలని ప్రజల స్థయిర్యాన్ని చెడగొట్టే వార్తలు-కథలు ప్రచారం కానివ్వరాదని హెచ్చరించారు. పత్రికా సంపాదకులు ఈ సమయంలో అనుసరించాల్సిన సంఘారురించి స్పష్టమయిన నిర్ణయాలను రూపొందించగలరన్న ఆశాభావం వెలిబుచ్చారు.

ముడిఫిలింపంపిణీ: సమాచారశాఖ ఆధీనం

గోపాలరెడ్డి వెల్లడి: ఫిలిం సలహా సంఘ సమావేశంలో వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 16: ముడిఫిలిం [illegible] పరిశ్రమకు సమాచార శాఖ [illegible] ప్రధానమైన పాత్ర వహించవలసి వస్తుందని ఫిలిం సలహాసంఘం ప్రథమ సమావేశంలో వెల్లడించారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో తక్కువగా దిగుమతిచేసుకుంటున్న ఈ ముడిఫిలింను చాలా పొదుపుగా వాడడంలో తోడ్పడవలసిందిగా ఫిలిం పరిశ్రమకు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వానికి - ఫిలిం పరిశ్రమకు మరింత సాన్నిహిత్యం ఏర్పడేలా చూసేందుకు ప్రభుత్వం ఈ మధ్యనే 22 మంది సభ్యులతో నియమించిన ఈ సంఘానికి శ్రీ గోపాలరెడ్డి అధ్యక్షులు.

భారతీయ చలనచిత్రాలను విదేశాలకు విరివిగా ఎగుమతిచేసే బాధ్యతను తమశాఖ నుంచి వాణిజ్యపరిశ్రమలశాఖలోని అంతర్జాతీయ వాణిజ్య విభాగం స్వీకరిస్తుందని కూడా శ్రీ రెడ్డి తెలియజేశారు. అయితే ఎగుమతుల స్పర్థి పథకాలు రచించడం - అమలుచేయడం విషయాలలో తమశాఖ సంబంధం పెట్టుకుంటూనే వుంటుందన్నారు. ఇంకా ఇలా ప్రసంగించారు:

"అంతర్జాతీయ ఫిలిం పుట్టవాంలో పాల్గొనే భారతీయ చిత్రాలసంఖ్య పరిమితంగా వుండడం నిరాకరకం. నిర్మాణం వర్ధతులు, ప్రయాణాలు మన దేశప్రజల అభిరుచులకు తగ్గట్లుగానే వుండవలసివున్నా, విదేశీ ప్రేక్షకులు ఆకర్షించే థోరణిలోకూడా చిత్రాలు తీస్తే దేశానికి, ఈ పరిశ్రమకుకూడా ప్రయోజన కరమే."

"అంతర్జాతీయ ఉత్సవాలలో పాలొనే మన చిత్రాల ఎన్నికకు తోడ్పడమని పరిశ్రమకు నా విజ్ఞప్తి. విశేషమయిన ప్రతిభ, ఆకర్షణ, గల చిత్రాలనే పంపారి. లేకపోతే, మానివేయడం ఉత్తమం."

"ఫిలిం సెన్సార్‌షిప్ గురించిన సూత్రం ఉత్తమమైనది. నైతికంగా అసకతవకలు, ఎగుడు దిగుడులు, సంభవించకుండా సమాజాన్ని, ప్రజలను, కాపాడేందుకు ఇది అవసరం. సభ్యులు కొన్ని ప్రమాణాలు నిర్ణయించడం తప్పనిసరి.

"అయితే మారుతున్న అభిరుచులు అలవాట్లు పద్ధతులు, దృష్టిలో పెట్టుకోవడం ఈ సెన్సార్షకు సలహా సంఘములకు, ఎంతయినా అవసరం. వాటినిబట్టే నిర్ణయం దేయాలి."

"ఈ సలహా మండలి తనక్షేత్రమయిన, కార్యభారాన్ని శ్రద్ధతో నిర్వహించగలదని ఆశించవచ్చు. సమాజంమట్టు ప్రదర్శనబాధ్యత ఎంతో గమనించడం ఈ మండలికి ముఖ్యం".

"సినిమా పోస్టర్ల విషయంలో నిర్మాతలు 'శ్రద్ధవహించాలి' వాటిని శాసనరీత్యా అదుపు చయాలని ఒక వాదన బలంగా వినవస్తున్నది.

"దేశంలో థియేటర్ల సంఖ్య 4800 మాత్రమే' కనుక వాణిజ్యరీత్యా ఎంతకాలం అవసరమో. న్యాయం గమనించి అంతేకాలం చిత్రాలను ప్రదర్శించాలని పరిశ్రమకు ఒక సూచన చేస్తున్నాను. దాన్ని మెంటరీం నిర్మాణానికి ఫిలిం డివిజన్ ఇస్తున్న మోయాన్ని ఉపయోగించుకోవాలి. ప్రభుత్వం ఒక పెట్టుబడి సంస్థను నెలకొల్పినా, పరిశ్రమ స్వయంగా సరపతి సౌకర్యాలు తెచ్చుకోగల ఏర్పాట్లు చేసుకోవడం మంచిది."

"ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఈ ఏడాదిలో తయారయిన ఉత్తమ చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు త్వరదగునోవాదో చెప్పాల్సిందిగా ఈ మండలిని కోరుతున్నాను.'

పత్రికలలో ప్రభుత్వ అడ్వర్టయిజ్‌మెంట్లు

1961-62 లో రు 4,71,644 లు ఖర్చు

హైదరాబాదు, డిసెంబర్ 15: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 1961-62 లో వార్తాపత్రికలలో అడ్వర్టయిజుమెంట్లు క్రింద రు 4,71,644 లు ఖర్చుచేసినట్లు చేదు శాసనసభలో ఒకప్రశ్నకు సమాధానమిస్తూ సమాచారశాఖామంత్రి శ్రీ పి. వి; నరసింహారావు తెలియజేశారు.

అడ్వర్టయిజుమెంట్లు ఇవ్వడములో దాదాపు భారతప్రభుత్వము అనుసరిస్తున్న విధానమునే రాష్ట్రప్రభుత్వము అనుసరిస్తున్నట్లు చెప్పారు.

ఉత్తర ఇరాక్ పరిస్థితులు

శ్రీ రిఛర్డ్ ఆండ్రెగ్

[illegible] పరిస్థితులు ఎలాగు వున్నవీ బయట ప్రపంచానికి స్పష్టంగా తెలియడం లేదు. అక్కడివున్న కుర్దు జాతీయులు జనరల్ కాసిమ్ ప్రభుత్వాన్ని ప్రతిఘటిస్తున్నారు. కుర్దుల తిరుగుబాటును అణచివేశామని జనరల్ కాసిమ్ పదే పదే ప్రకటించుకొన్నారు. అంతకు తప్ప మరొక వార్త లేదు. కుర్దులు మైనారిటీ అయినప్పటికి ఇరాక్‌లోజరిగే కొద్ద చుట్టుప్రక్కల జిల్లాలైన సిరియా, టర్కీ, ఇరాన్‌లలోకూడ కుర్దులు ఉన్నారు. కొవుత కుర్దు మనుష్యశాస్త్రవేత్తలు కాకుండా ఇరు సోకస్‌లోను, అంకారాలోను, టెహరాన్‌లోను కూడా రగులుకొంటూనే వున్నది.

కొని ఇప్పుడు ఉప్పుడే కుర్దుల తిరుగుబాటును గురించి కొన్ని రహస్య విషయాలు బయటపడినవి. ప్రత్యేక ప్రతినిధులు కొందరు కుర్దు రైతుల కలుసుకోగలగడంవలన కొన్ని విషయాలు తెలిసి వచ్చినవి. "ప్రపంచ మార్క్సిస్ట్ సమితి" అను కమ్యూనిస్టు అంతర్జాతీయ పత్రికలో జనరల్ కాసిమ్ మీద ప్రచురించిన వేరాలవలన కూడా కొన్ని విషయాలు తెలిసినవి. ఆ విషయాలు క్రింద ఉదహరిస్తున్నాం.

కుర్దుల తిరుగుబాటు దేశ వ్యాప్తమైనది. ఉత్తర ఇరాక్‌లోని పర్వత శ్రేణులలోవున్న కుర్దులమీద జనరల్ కాసిమ్‌కు ప్రయత్నం ఏమీ అధికారం లేదు. కొని ప్రస్తుతం ఈ కుర్దులకు పై దేశాలనుండి ఏ మాత్రం సహాయం లేదు. వారి వాయువదు ముల్లా [illegible] పరిత్యరాన్నుంచి ఉత్తర [illegible] యుద్ధ సామగ్రి వాళ్ళు కాసిం ప్రభుత్వాన్ని పడత్రోయగా బాలీసులు వద్దనూ సైనికుల వద్దనూ దొరకిన ఆయుధాలు మాత్రమే. ప్రస్తుతం కుర్దులలో ఎవరికీ జనరల్ కాసిమ్ విరోధి అయినప్పటికి ఇరాక్‌లోజరిగే కొద్ద చుట్టుప్రక్కల జిల్లాలకు విస్తారం ఇస్తే [illegible] లేదు.

కుర్దు వాయువదు [illegible] ఉత్తర ఇరాక్‌లో అంతర్గతపరిపాలనను [illegible] ప్రస్తుతం మీకు సహాయం చేస్తున్న కక్షిదారులు ఎవరూలేరు. మేము మా బలం పుష్కలంగా గెలుచుకలిగిన గెలుపులు తప్ప మరొకటి మాకు రాదని మాకు తెలుసును. వేరే విదేశీ సహాయం కూడా లేదు అనగా అవసరమని కూడా మాకు తెలుసును. సహాయానికి ఎవరు ముందు చేయి జాపుతే వారి సహాయాన్ని మేము అంగీకరించి దలచుకొన్నాము" అని పలికి వున్నారు బరాసీ, ఉత్తర ఇరాక్‌లో కుర్దుల పరిస్థితి ఇలావున్నది. ఏ తుదంతో నైనా కుర్దిస్థాన్ ప్రాప్తం కావచ్చును.

—పోరం సర్వీస్]

సమితి ఆర్థిక చిక్కులు తొలగించే మార్గం

సంవత్సరం క్రిందట ఐక్యరాజ్య సమితి తాత్కాలిక కార్యదర్శిగా ఎన్నికైన ఉతాంట్ ఇప్పుడు సమితి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనాడు. ఆయన ఎన్నికైన నాటినుంచి అయిదేళ్లు ఈ పదవిలో ఉంటారు.

అయితే ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనారుగదా అని ఈ పదవీ భారం తగ్గుతుందని కోరరు. ప్రపంచంలో అనేక ప్రాంతాలలో ఉద్రిక్తతలు, నిస్పృహ సమస్యలూ ఇంకా పరిష్కారం కాకుండా ఉన్నవి. ఉతాంట్‌కిముందు ఆ పదవిలోఉన్న శ్రీ హామర్ షెల్డ్ కాంగో సమస్యమీద గట్టి కృషి చేస్తూ, ఆ కృషిలోనే అసువులు బాగొట్టుకున్నారు. ఈ సమస్య ఇప్పటికీ సమితికి అతి ముఖ్య సమస్యగా తయారైపోయింది.

ఇప్పుడు సమితి తీవ్రమైన ఆర్థిక చిక్కులను ఎదుర్కొటున్నదంటే ఇందుకు ఆ కాంగో సమస్యే కారణం. కాంగోలో సమితి తన పైన పెట్టుకొన్న భారమైన బాధ్యతల నిర్వహణకు పెట్టవలసి వచ్చిన ఖర్చులను అన్ని దేశాలమీద వాటాలువేయగా అనేక దేశాలుతమ వంతు చెల్లించ నిరాకరించినవి. అట్లానే మధ్యప్రాచ్యంలో శాంతి పరిరక్షణ కృషిలో సమితి ఖర్చులను భరించటానికి కూడా అనేక దేశాలు నిరాకరించినవి.

సర్వ ప్రతినిధిసభ ఈ సమస్యమీద ప్రపంచ న్యాయస్థానం సలహా కోరింది. ఇట్లా తమ వంతు చెల్లించ నిరాకరించిన అనేక దేశాలు ఆ న్యాయస్థానం ముందు తమ తమ వాదాలు తెలిపినవి. అయితే ఆ న్యాయస్థానం చివరికి ఈ ఖర్చులను అన్ని దేశాలు విధిగా చెల్లించవలసి ఉంటున్నవని సలహా ఇచ్చింది.

ఇక ఇప్పుడు ప్రపంచ న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు దృష్ట్యా సర్వ ప్రతినిధిసభ ఆ నేమ

హెచ్. ఎస్; మరియు ఎం. పి. ఎస్. ఎల్. సి. ఫలితాలు

హైదరాబాదు డిసెంబర్ 15 :1962 సంవత్సరంలో జరిపిన హైయ్యర్ సెకండరీ మరియు మల్టీ పర్పస్ స్కూల్ లీవింగ్‌సర్టిఫికేట్ పరీక్షలో క్రింది నంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులయినవారు. వీరు 1963—64 లోనూ ఆ తరువాత కూడా ఆంధ్ర, వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యాభ్యాసానికి అర్హులుగా కూడా ప్రకటించబడినది.

గమనిక : కాలేజీలో చేరే సంవత్సరం అక్టోబరు 31 నాటికి 16 ఏండ్ల ఎయిన్నట్టు పూర్తి కానివారు పై విశ్వవిద్యాలయాలలో ఉన్నతవిద్య కోర్సులలో చేరడానికి అనర్హులు.

ఆంధ్ర విశ్వ విద్యాలయ ప్రాంతం

పూర్తి పరీక్ష : 528, 1090, 1091.

క్రింది నంబర్లుగల విద్యార్థులు గ్రూప్ సిస్టమ్ క్రింద పరీక్షను పూర్తి చేసుకున్నారు.

3 39 41 42 44 75 155 57 63 90 91 208 09 11 49 52 90 91 96 300 10 42 60 72 83 91 406 08 36 45 50 61 81 82 97 505 26 39 50 54 62 69 72 73 75 77 78 79 91 92 93 95 97 99 611 15 42 52 53 63 69 71 83 97 99 703 09 12 13 40 41 46 54 62 89 92 95 96 98 807 08 09 11 19 20 27 28 33 41 46 84 88 915 22 43 44 62.

1012 18 36 99 1121 22 23 26 44 69 70 76 82 84 1200.

క్రింది నంబర్లు గల అభ్యర్థులు 1964—65 సంవత్సరంలో కాలేజీలలో చేరడానికి అర్హులు.

పూర్తి పరీక్ష : 620 మాత్రం.

గ్రూప్ సిస్టమ్ క్రింద ఉత్తీర్ణులు : 791 మాత్రము.

క్రింది నంబర్లుగల విద్యార్థులు, నంబరు ప్రక్కన బ్రాకెట్‌లో సూచించిన గ్రూపు లేక గ్రూపుల్లో ఉత్తీర్ణులైనారు:

35 (1) 36 (1) 45 (4) 46 (4) 47 (4) 48 (1) 51 (1) 70 (1) 76 (1) 84 (4) 176 (2) 93 (2) 204 (1, 2) 13 (2) 16 (1) 23 (2) 24 (2) 32 (2) 33 (2) 40 (2) 41 (2) 42 (2) 51 (3) 57 (1) 63 (1) 67 (1) 69 (1, 2) 70 (1, 2) 73 (1) 74 (4) 75 (4) 76 (1, 4) 77 (4) 78 (4) 79 (1) 85 (2) 87 (1) 88 (3) 89 (1, 2) 94 (4) 99 (3) 315 (1, 2) 16 (1) 17 (1) 19 (1, 4) 20 (4) 21 (4) 25 (2) 35 (3) [illegible] 51 (1, 3) 52 (1) 55 (3) 56 (3) 63 (3) 64 (3) 69 (3) 74 (1) 75 (1) 81 (1) 89 (1) 90 (3) 95 (1) 97 (1, 3) 98 (3) 410 (3) 11 (3) 13 (3) 14 (3) 16 (3) 18 (3) 19 (3) 21 (3) 22 (3) 25 (1) 26 (1) 29 (1) 30 (4) 31 (4) 63 (1) 65 (1, 3) 68 (1) 69 (2, 4) 71 (3) 72 (2) 74 (3) 76 (3(88 (3) 92 (2) 94 (3, 4) 95 (3) 509 (1) 10 (2) 11 (2) 12 (2) 15 (1) 17 (1) 18 (1) 19 (1) 36 (2) 41 (1) 44 (1) 47 (1) 60 (2) 66 (2) 68 (3) 76 (2) 81 (1) 82 (4) 83 (4) 86 (3) 98 (3) 603 (2) 17 (4) 18 (4) 23 (3) 35 (4) 36 (1, 4) 37 (2) 38 (2, 4) 47 (3) 50 (2) 54 (2) 55 (1) 58 (3) 60 (1) 61 (3) 74 (2) 80 (4) 82 (1) 85 (1) 90 (1) 92 (1) 93 (1, 2) 94 (1) 95 (4) 96 (1) 708 (2) 15 (1) 16 (1) 17 (1) 18 (1) 21 (3) 30 (4) 31 (4) 33 (2) 35 (1) 36 (1) 39 (2) 43 (2) 45 (3) 48 (2) 49 (2) 50 (2) 51 (3) 52 (2) 63 (1) 65 (1) (66 (1) 67 (1, 4) 69 (1) 70 (1) 73 (1, 4) 75 (3) 76 (3) 80 (3) 81 (3) 84 (3) 94 (2, 4) 803 (1,4) 04 (4) 06 (1) 10 (1) 17 (2) 18 (2) 21 (1, 2) 23 (1) 25 (4) 26 (1) 29 (2) 31 (4) 47 (3) 48 (1, 2) 49 (1) 50 (1) 52 (1) 53 (1, 4) 55 (1) 56 (1) 57 (1) 58 (1) 59 (1) 60 (1) 62 (4) 63 (1, 4) 64 (1, 4) 68 (1, 2) 70 (1) 71 (2) 83 (2) 85 (2) 91 (2) 92 (2) 93 (2) 94 (2) 95 (1) 97 (1, 4) 99 (1) 901 (1) 02 (1) 04 (1, 2) 10 (2) 11 (3) 14 (3) 18 (2) 27 (1) 28 (1) 29 (1) 30 (1) 33 (2) 35 (1, 4) 36 (4) (37 (2) 40 (1) 47 (1) 48 (1) 61 (2) 52 (2) 54 (1) 58 (2) 63 (2, 4) 66 (3) 67 (3) 68 (1, 2) 69 (1) 70 (1) 71 (1) 72 (1) 73 (1, 2) 74 (1, 2) 77 (1) 79 (1) 83 (4) 84 (4) 94 (2) 95 (2) 97 (4).

1005 (1) 06 (1) 09 (3) 11 (2) 14 (1) 25 (2) 26 (2) 30 (2) 32 (2) 67 (1) 68 (1) 73 (1,2) 88 (2) 92 (1) 93 (2) 94 (2) 1102 (1) 09 (1) 39 (2) 41 (2) 42 (2) 55 (2) 57 (2) 65 (1) 72 (1) 73 (1) 83 (2) 97 (1) 1207 (2) 08 (3).

క్రింది నంబర్లుగల విద్యార్థుల ఫలితాలు, కారణమేమి వివరాలు అందినందున ఆపివేయబడినవి:

5 నుంచి 34 50 52 నుంచి 61 67 నుంచి 69 71 72 74 75 నుంచి 136 139 నుంచి 47 79 నుంచి 89 94 నుంచి 203 05 06 17.

1042 43 45 నుంచి 49 54 నుంచి 64 70 1112 నుంచి 15 17 నుంచి 19 28 నుంచి 32 48 51 నుంచి 54 58 59 60 నుంచి 64 67 85 నుంచి 96 1204 నుంచి 06.

క్రింది నంబర్ల విద్యార్థుల ఫలితాలు త్వరలో ప్రకటించబడును.

944 ఎ 944 బి 944 సి 944 డి 944 ఇ.

905 మరియు 981 నంబర్లుగల విద్యార్థుల ఫలితాలు, పరీక్షలో కాపీకొట్టారన్న అనుమానంచేత ఆపివేయబడినవి.

శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయ ప్రాంతం

పూర్తి పరీక్ష : లేదు.

గ్రూప్ సిస్టమ్ క్రింద, క్రింది నంబర్లు గల విద్యార్థులు పరీక్షను పూర్తి చేసుకున్నారు.

1240 61 68 72 76 77 79 80 89 1302 17 19 35 38 40 56 64 65 66 70 71 72 73 1405 20 21 24 30 41 43 47 53 57 60 66 72 74 85 1505 11 18 19 22 31 34 38 41 62 63 64 70 73 77 78 83 84 94 1623 24 52 57 62 65 70 80 88 91 99 1714 27 30 32 35 47 59 62 72 77 82 98 99 1803 05 11 24 25 46 63 1926 27 28 29 50.

1964—65 విద్యాసంవత్సరంలో కాలేజీలతో చేరడానికి క్రింది నంబర్లు గల విద్యార్థులు అర్హులు.

గ్రూప్ సిస్టమ్ క్రింద ఉత్తీర్ణులైనవారు : 1231 71 1726.

క్రింది నంబర్లుగల విద్యార్థులు, వారి నంబర్ల ప్రక్కన బ్రాకెట్లలో ఉదహరించిన గ్రూపు లేక గ్రూపుల్లో ఉత్తీర్ణులైనారు :

1210 (1) 11 (2, 4) 12 (1) 18 (2) 23 (1) 25 (1) 41 (1, 2) 42 (1) 43 (3) 46 (1, 2) 47 (1, 2) 48 (1) 53 (1) 58 (1) 66 (2) 67 (2) 73 (2) 74 (2) 75 (2) 82 (1) 83 (1) 84 (2) 85 (2) 86 (2) 88 (1(91 (4) 92 (1, 4) 93 (1, 4) 94 (4) 95 (1) 96 (4) 97 (1) 98 (1) 99 (2) 1300 (2) 03 (2) 04 (2) 06 (2) 07 (2) 08 (2) 23 (1, 2, 4) 24 (1) 25 (1, 2) 28 (1, 4) 29 (1) 34 (2) 39 (3) 43 (1) 44 (1) 45 (1) 47 (2) 48 (1, 2) 49 (1, 2) 53 (2) 55 (2) 59 (1) 60 (2) 62 (1) 63 (1, 2) 67 (1) 68 (1) 69 (1) 75 (1) 79 (1, 2) 80 (1, 2) 81 (1, 3) 82 (1, 2) 85 (2) 86 (3) 92 (1) 93 (2) 94 (1) 95 (2) 96 (4) 98 (2) 99 (2) 1400 (1, 2, 4) 02 (1, 2) 03 (1) 04 (1) 06 (2) 07 (2) 08 (1, 2) 12 (1) 13 (1) 15 (2) 18 (2) 25 (4) 26 (2) 31 (2) 34 (2) 35 (2) 38 (2) 44 (2) 52 (4) 62 (1,2) 63 (2) 67 (2) 78 (1) 80 (2) 82 (2) 87 (1) 88 (1, 2) 89 (1) 90 (1) 95 (1) 99 (2) 1501 (2) 07 (1) 10 (2, 4) 12 (3) 13 (1) 15 (3) 23 (3) 24 (1) 27 (1) 28 (1) 33 (1) 37 (1) 39 (2) 40 (2) 42 (4) 43 (4) 44 (4) 46 (2) 47 (3) 48 (1) 52 (2) 53 (2) 55 (1) 56)1) 57 (2) 58 (2) 59 (2) 61 (1) 66 (1) 67 (1) 68 (2) 72 (4) 75 (2) 76 (1, 2) 80 (4) 81 (2) 82 (1) 86)1(88 (3) 90 (3) 97 (3) 99 (2) 1600 (4) 33 (4) 34 (2, 4) 35 (1,2,4) 37 (4) 40 (1, 3) 41 (3) 44 (2) 45 (1) 46 (1, 2) 48 (3) 49 (1) 53 (3, 4) 54 (4) 56 (2) 58 (1, 2) 63 (1) 66 (4) 67 (1, 4) 68 (4) 69 (4) 74 (1, 2) 77 (2) 78 (2, 4) 79 (2, 4) 82 (2) 83 (4) 84 (1) 87 (2) 92 (1) 94 (1, 4) 95 (4) 1700 (1, 3) 01 (4) 04 (4) 05 (1) 07 (4) 08 (4) 09 (4) 10 (1) 12 (1) 15 (1, 4) 16 (1) 17 (1) 20 (1) 23 (1, 4) 28 (1, 2, 4) 29 (1) 37 (2) 40 (2) 41 (1) 42 (1) 43 (1) 44 (1, 2) 49 (2) 51 (2) 54 (2) 55 (2) 64 (1) 65 (1) 66 (1) 67 (1) 71 (2) 74 (2) 75 (1) 76 (1) 79 (3) 83 (2) 85 (2) 86 (1) 87 (1, 4) 90 (1) 92 (4) 93 (4) 1801 (1) 07 (4) 10 (1, 2) 12 (2) 14 (2) 15 (3) 16 (1,3) 17 (3) 18 (3(28 (1(32 (1(35 (1, 2) 36 (1) 41 (2(47 (2(48 (1(52 (1) 53 (1) 54 (1) 60 (2) 62 (2) 69 (1) 70 (1) 71 (2) 80 (1) 81 (2) 82 (1) 85 (1) 86 (1) 87 (2) 89 (2) 1903 (2) 04 (1) 05 (2) 17 (2) 41 (1) 42 (2) 44 (1) 49 (3).

వివరాలు అందనందున క్రింది నంబర్లు గల విద్యార్థుల ఫలితాలు ఆపివేయబడినవి.

1601 నుంచి 21 27 నుంచి 32 1890 నుంచి 1902 07 నుంచి 14 20 నుంచి 24 30 మరియు 31 33 నుంచి 38.

1216 మరియు 1217 నంబర్లు గల అభ్యర్థుల ఫలితాలు త్వరలో ప్రకటించబడుతవి.

రికార్డు పుస్తకం లేనందున 1681 నెంబరు విద్యార్థి ఫలితము ఆపివేయబడినది.

గమనిక : గ్రూపు సిస్టము యిలా ఉంటుంది. గ్రూప్ 1—ప్రథమభాష, గ్రూపు 2—ద్వితీయభాష—ఇంగ్లీషు, గ్రూపు 3—భాషేతర సబ్జక్టులన్నీ. గ్రూప్ 4—తృతీయ భాష—హిందీ.

'సమభారతదేశం: విస్తరణమా, పరివర్తనమా?' అనే అంశంమీద శ్రీ టి. పి. ఎస్. మీనన్ ఢిల్లీ ఆకాశవాణి కేంద్రంలోని సమావేశ మందిరంలో ఉపన్యాసాలని (ఇవే సర్దార్ పటేల్ స్మారక ఉపన్యాసాలు) మొన్న 12 న ప్రారంభిస్తున్న దృశ్యం.

దేవరకొండలో ఊరేగింపు

రక్షణనిధికి 2 వేలపైచిలుకు విరాళం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 14 : చైనా దురాక్రమణను ఖండిస్తూ దేవరకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పెద్ద పూరేగింపు జరిగింది. ఆతర్వాత మునిసిపల్ చైర్మన్ శ్రీ సాంబయ్య అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో రు. 2340 లు రక్షణ నిధికి విరాళాలు వసూలైనాయి.

పెదమునగాలలో వసూళ్లు

దేవరకొండ సమితి తాలూకా పెదమునగాల అజాంపూర్ గ్రామాలలో రక్షణ నిధికి సరుసగా రు. 1075 లు, రు. 1721 లు విరాళాలు వసూలైనాయి.

మంగోడు సమితి తాలూకా కొండర్లి గ్రామస్థులు రక్షణ నిధికి రు. 1000 విరాళం యిచ్చారు.

ఏలేరు రిజర్వాయరు పథకం: రాజధానిలో మునిసిపల్ పన్ను కట్టేవారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 15 : పశ్చిమ గోదావరిజిల్లా ఏలేశ్వరము ఇద్దర 'ఏలేరు రిజర్వాయర్' గూర్చి కేంద్ర జలవిద్యుత్ మండలి నుండి సాంకేతిక విమర్శ అందినట్లు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి స్వర్ణ వ్యవధి ప్రశ్నకు సమాధానముగా శ్రీ మహమ్మద్ ఇస్మయిల్‌కు తెలియజేశారు. ఈ సాంకేతిక విమర్శ ప్రధాన ఇంజినీరు పరిశీలనలో పుందని, మండలి అనుజ్ఞ అందగానే పరిపాలనా సంబంధమైన మంజూరు ఇచ్చి, డబ్బు లభ్యమైనప్పుడు పనులు జరుపుతా మన్నారు.

రాజధానిలో మునిసిపల్ పన్ను కట్టేవారు

మునిసిపల్ పరిపాలనాశాఖమంత్రి శ్రీ అల వాటి వెంకట్రామయ్య నేడు శాసన సభలో రాజధానిలో మునిసిపల్ పన్ను కట్టేవారి 104711 మంది పున్నారని, అందులో 23874 మంది సర్‌చార్జీ కట్టవలసి వచ్చిందని అన్నారు.

సర్‌చార్జీ, ఆస్తిపన్ను వసూలు విషయం శ్రీ బి. రాందేవ్ ప్రభుత్వము దృష్టికి తెచ్చినప్పుడు మంత్రి పై విషయం తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ఆస్తి పన్ను పై సర్‌చార్జీ చట్టము క్రింద పెద్ద మునిసిపాలిటీలు, హైదరాబాద్ కార్పొరేషన్ ప్రాంతములోవున్న కొన్నిరకాల భవనాలు ఈ సర్‌చార్జీక్రిందకు వస్తాయనీ, మునిసిపల్ కమిషనర్ 1961 నుండి సమావారము కోరకించి ఆస్తిపన్నుపై సర్‌చార్జీవిధింపు, వసూలుకు చర్య తీసుకున్నారని మంత్రి చెప్పారు.

చెల్లించేవారికి సౌకర్యము నిమిత్తము సర్‌చార్జీ బకాయిలను సరుసమైన వాయిదాలమీద వసూలుచేయాలని కమిషనర్ ఉద్దేశించినట్లు కూడా మంత్రి తెలియజేశారు. అయినా ప్రభుత్వము ఈ విషయాన్ని అలోచించి కమిషనర్‌కు అవసరమైన ఉత్తర్వులు ఇవ్వగలరన్నారు.

చైనా దుశ్చర్యకు సింహళం ఉపసభాపతి ఆగ్రహం

పంచశీలకాదు "పచ్చ"శీలనే పెకింగ్ పాటిస్తోందనని విమర్శ

కొలంబో, డిసెంబరు 15: భారత సహాయ నిధికి ఒకరోజు జీతం (122 పౌండులు) విరాళంగా ఇచ్చిన సింహళ ప్రజాప్రతినిధుల సభ ఉపసభాపతి శ్రీ హాగ్‌ఫెర్నాండో చైనాను దుయ్యబట్టారు.

ఈ సరిహద్దు వివాదంపట్ల సింహళం అనుసరిస్తున్న వైఖరినికూడా ఆయన విమర్శించారు.

చైనా "పంచశీలను" కాక, "పచ్చశీల" (అబద్ధాల సిద్ధాంతం)ను పాటిస్తోందని శ్రీ ఫెర్నాండో ఒక పత్రికాప్రకటనలో ఆరోపించారు.

అందులో ఇలా ఉంది: "టిబెట్‌మీద దండయాత్రచేసి చైనా అమానుషమైన నేరం చేసింది. భారతదేశంతో తనకుగల వివాదం విషయంలో యుద్ధోన్మాదం ప్రదర్శిస్తోంది. స్వేచ్ఛయందు, ప్రజాస్వామిక పద్ధతులలో ఎన్నికయ్యే ప్రభుత్వాలయందు అభిమానం ఉన్న వారందరూ వెంటనే సమైక్యంగా అటవిక మూకలకు తగిన బుద్ధి చెప్పాలి."

"ఇలాంటి సమస్యలపట్ల మన ప్రభుత్వం అనుసరిస్తున్న దాగుడుమూతల వైఖరిని నేను ఖండిస్తున్నాను. ఇది ఎవరి సొంత వ్యవహారమూ కాదు. ప్రజాస్వామిక దేశాల భద్రతకు ప్రపంచ శాంతిపట్ల మనం అనుసరించే వైఖరులకు భిన్నదారి ప్రమాదం ఏర్పడింది. సామ్యవాదంఅన్న పేరుతో నియంతృత్వ శక్తులు వెంటనే దాడిచేసే ప్రమాదం ఉన్నదని మనలో చాలామందికి అర్థం కావటంలేదు."

"తమ అబద్ధాల సిద్ధాంతాన్ని కప్పిపుచ్చుకునేందుకు చైనీయులు పంచశీలనుగూర్చి కబుర్లు చెబుతున్నారు. శ్రీ నెహ్రూ వచ్చినప్పుడు సింహళప్రభుత్వం రేడియో చేసిన వ్యాఖ్యానాలు వినిపించే చాలు, అప్పుడు శ్రీ నెహ్రూ లక్షణాలనుగూర్చి పనంచేసిన వర్ణనను మనం నిజంగానే నమ్ముతున్నట్లయితే, అంటే మహా పురుషుడి మీద అభాండాలు వెయ్యడానికి ప్రయత్నిస్తున్నందుకు అందరికంటే ముందు మనమే చైనా మీద యుద్ధం ప్రకటించవలసి ఉంటుంది.

నిధికి రు 3½ కోట్లు వసూలు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబర్ 16 : ఈసారి శాసనసభ సమావేశమయ్యేలోగా ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రక్షణనిధి అనుకున్న ప్రకారము రు 3½ కోట్లు పూర్తికాగలదని ముఖ్యమంత్రి నేడు ఇక్కడ అభయమిచ్చారు.

శాసనసభా కాంగ్రెసుపక్ష సమావేశములో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయికి స్వాగతము చెప్పుతూ ఇతరరాష్ట్రాలలో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో రక్షణనిధికి వసూళ్లు తక్కువే నని ముఖ్యమంత్రి చెప్పారు.

అయితే ఇకముందు యుద్ధకృషికి పట్టుదలతో పనిజరుగుతుందని హామీ ఇచ్చి శాసన సభ్యులతోసహా ప్రజాప్రతినిధులందరు మరుకుగా పనిచేసే వారివారి విద్యుక్త ధర్మమును నెరవేర్చగలరని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య తలకు ధూపాలు వసూలుచేయాలన్నారని, కనీసము ఈ లక్ష్యము నెరవేరగలదని ఆశిస్తున్నామని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

దేశములో అత్యవసర పరిస్థితి ఏర్పడిన ఈ తరుణములో నదీజలాల సమస్యలాంటి వివాదగ్రస్థమైన సమస్యలపట్ల వివాదాయిదా వేయడము అవసరమని ఈ అవకాశము తీసుకొని ముఖ్యమంత్రి కేంద్ర ఆర్థికమంత్రికి విజ్ఞప్తిచేశారు. ప్రజలలో అనుమానాలను తొలగించడానికి ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని రక్షణసంస్థలను, స్థావరాలను ఏర్పాటుచేయాలని కోరారు.

రక్షణనిధి మరుకుగా ఎక్కువగా వసూలు చేయులకు ఏమిచేస్తే బాగుంటుందో సలహా ఇవ్వవలసిందిగా శ్రీ మొరార్జీ దేశాయిని ముఖ్యమంత్రి కోరారు.

భారత ప్రభుత్వ విద్యార్థి వేతనాలు

హైదరాబాద్, డిశంబర్ 16 : విశాఖపట్టంలోని ఎ. వి. యన్. కళాశాల విద్యార్థి శ్రీ జి. మోహన్ రావు (పి. యు. సి.), శ్రీ వి. ఆర్. సాయిబాబాలకు భారత ప్రభుత్వ విద్యార్థి వేతనము లభించింది.

నోట్లే ఓట్లు: కొత్తరకం పోలింగ్

బొంబాయి, డిసెంబర్ 16 : చైనా దురాక్రమణదారులకు వ్యతిరేకంగా బొంబాయినగర పౌరులు ఈ ఉదయం "విజయంకోసం ఓట్లు" అన్న కార్యక్రమంక్రింద బాలట్‌పెట్టెలలో ఒక రూపాయి కాన్సెస్సినోట్లు వెయ్యటం ప్రారంభించారు.

నగరం మొత్తం మీద ఇరవైఒకటి పోలింగుకేంద్రాలు 2500 ఏర్పాటు అయ్యాయి.

దేశరక్షణ నిధికి ధనం సేకరించే నిమిత్తం నగర రక్షణ సంఘం ఈ వినూత్న పోలింగ్ ఏర్పాటు చేసింది. దేశ సరిహద్దులను రక్షిస్తున్న జవానులయందు తమకుగల విశ్వాసాన్ని చేయగల సహాయాన్ని ప్రజలు నిరూపించుకొనడానికికూడా ఇది దక్కని అవకాశం కల్పించింది.

ఈ కార్యక్రమాన్ని తాము అశించిన విధంగానే ప్రజలు అభిమానిస్తున్నారని రక్షణసంఘం ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

పోలింగ్ కేంద్రాలను ఉదయం 9 గంటలకు తెరవరు. సాయంత్రం 5 గంటలకు మూసివేస్తారు. "ఓట్లు" రేపు కలెక్టర్ ఆఫీసులో లెక్కపెడతారు.

భారత్‌కు నాటో నైతిక తోడ్పాటు

చైనా చర్యలు ప్రమాదకరమని హెచ్చరిక

పారిస్, డిసెంబరు 15 : కమ్యూనిస్టు చైనాతో సంభవించిన సరిహద్దు పోరాటంలో భారతదేశానికి ఉత్తర అట్లాంటిక్ సంధి కూటమి నేడు నైతిక తోడ్పాటు అభినందించింది.

ఆసియాలో కమ్యూనిస్టు చైనా చర్యలు కలిగే "ప్రమాదకర పరిణామాలను" కూడా ఈ కూటమిలోని రాజ్యాల విదేశాంగ, రక్షణ, ఆర్థికశాఖల మంత్రులు ఒక ప్రకటన చేశారు.

ప్రధాని శ్రీ నెహ్రూకు ఈప్రకటన విస్పష్టంగా నైతికతోడ్పాటు అందజేసింది.

నాటో సైనిక శక్తిని మరింత సమాసపాతిపదికపై పటిష్టం చెయ్యాలని కూడా వారు అంగీకరించారు. మాస్కో సరుసమైన ప్రతిపాదనలు ఎప్పుడుచేసినా ప్రచ్ఛన్నయుద్ధం ఉద్రిక్తతను తగ్గించడానికి సైతం వీరు సంసిద్ధతను వెల్లడించారు.

సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడు శాసనమండలిలో శ్రీ కూర్మాచార్యులు ప్రశ్నకు సమాధానముగా విజయనగరము మహారాజావారి సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ పదవిని గౌరవ పదవిగా చేసే విషయం ఆలోచనలో వున్నట్లు చెప్పారు.

ప్రాచ్య విద్యార్థులకు ప్రాధాన్యముఇస్తూ అనగా సమయం వచ్చినప్పుడు ఈ సంగతి పరిశీలించ బడుతుందని మంత్రి అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు పండితులకు కొరత లేదని మరో ప్రశ్నకు సమాధానము ఇచ్చారు.

ప్రభుత్వేతర పాఠశాలల్లో రెండవ తరగతి తెలుగు పండితులకు కొరతగా వుందనీ రిటైరయిన మొదటి తరగతి పండితులను రెండవ తరగతి పండితులుగా నియమించుటకు అనుమతి ఇస్తున్నామని మంత్రితెలియజేశారు. అంటే గాక రెండవ తరగతి పండిట్‌లలోనూ కొన్ని తరగతుల ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచుతూ వుత్తర్వులు ఇచ్చినట్లు చెప్పారు.

కోడాడ సమితి రక్షణ సంఘం

నిధికి నగదుబంగారం వసూళ్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 14 : కోదాడ పంచాయితీసమితి ప్రజారక్షణ సంఘం ఇంటివరకు రక్షణ నిధికి రు. 8042 లు, 72 గ్రాముల బంగారము పోగుచేసింది.

పంచాయితీసమితి అధ్యక్షుడు అత్యవసర పరిస్థితి ఉన్నంతకాలం నెలకు రు. 50 లు చొప్పున రక్షణ నిధికి విరాళం ఇవ్వడానికి నిర్ణయించుకున్నారు.

పంచాయితీ సమితి ఉద్యోగులు తమ జీతాలలో 10 శాతం రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు.

లక్ష్మీపురం గ్రామవాసి శ్రీ గురవారెడ్డి రు. 300 లు ఖరీదుచేసే రేడియో విరాళంగా ఇచ్చారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుల ఎన్నికలు

ప్రణాళికల మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి శ్రీ విశ్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానము ఇస్తూ జిల్లా పరిషత్ అధ్యక్షుల ఎన్నికలు పూర్తి అయినట్లనీ, వారిలో అయిదుగురు శాసనసభ సభ్యులు, ముగ్గురు పార్లమెంటు సభ్యులు, ఒకరుగురు పరిషత్ సభ్యులు వున్నారని చెప్పారు. శాసనసభ్యులు జిల్లా పరిషత్ అధ్యక్షులు అవుటకు వీలులేకుండా మంత్రి ముందుకురానున్న పంచాయితీసమితులు, జిల్లా పరిషత్‌ల బిల్లులో ఒక షరతు చేర్చబడినట్లు తెలియజేశారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు ప్రశ్నకు సమాధానముగా వరంగల్లు జిల్లాలో మార్చి 3వరకు సర్వార్థ ప్రాజెక్టు అమలుకు రు 19,33,112 లు ఖర్చు అయినట్లు గిరిజనులు కనివారి తక్కానీ, లేదా బాపునిమిత్తము సుంకాలు చేయలేదని మంత్రి తెలియజేశారు.

సర్వరణ

హైదరాబాద్, డిసెంబరు 15 : శనివారము డిసెంబరు 15 వ తేదీ పత్రికలో అయిదవకాలము రెండోపేరాలో ముఖ్యమంత్రి శాసన పరిషత్‌లో ఇచ్చిన సమాధానములో మొదటి పేరాలోనైతే "నేను అక్కడ పూర్తిగా విఫలమయ్యాను" అని చదువుకోవలెను.

చమురు రంగంలో ప్రయివేటు సంస్థలకు అవకాశాలు

మాలవియా హామీ: చర్చలు సర్దుబాట్లు చేసుకోవాలని పాశ్చాత్యసంస్థలకు సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 15 : కొన్ని ముఖ్యమయిన కారణాలవల్ల దేశంలో చమురు అన్వేషణ, తయారీ, పంపిణీ పద్ధతులపై తమ అజమాయిషీ చెలాయించాలని ప్రభుత్వం భావిస్తున్నా, ప్రయివేటురంగం ముఖ్యంగా పాశ్చాత్య చమురు సంస్థలు ఇందులో పాల్గొనడం విషయంలో మార్చడానికి వీలులేని ఇచ్చిపుచ్చుకోలు సిద్ధాంతమే ఆధారమవుతుందని కేంద్ర సహజ-చమురు శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవియా నేడిక్కడ స్పష్టం చేశారు.

ప్రభుత్వాధీనంలో గల భారతీయ చమురు సంస్థ మొదటి సర్వీస్ కేంద్రానికి ప్రారంభం చేస్తూ శ్రీ మాలవియా ఇంకా ఇలా అన్నారు:

చమురురంగంలో ప్రయివేటు సంస్థలు బాగా సహకరించడానికి అనువయిన పరిస్థితులను సృష్టించేవిధానాన్నే ప్రభుత్వం అనుసరిస్తూవచ్చింది. ఇందుకు తగు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వంతో వివరంగా చర్చించి సర్దుబాట్లు చేసుకునేట్లయితే విదేశీ సంస్థలకు స్వాగతం పలుకుతాం. ఒకసారి వారు అలాచేసి హస్తే పరస్పరం అర్థంచేసుకోవడం వృద్ధి అవుతుంది."

"వ్యవసాయిన వాణిజ్యమూలాలు దృష్ట్యా పెంట్రల అజమాయిషీ-అదుపు అవసరమో, అంతా ఈ చమురు పరిశ్రమపై చెలాయించాలని వివిధ దేశాలప్రభుత్వాలు యుద్ధానంతరం సంకల్పించాయి. కనుకనే ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తున్నాను."

"దేశంలోపారినా 160 లక్షల టన్నులపెట్రోలియం నరుకులు చతుర్థ ప్రణాళికలభరునాటికి కాలంసిద్ధంకుంటుంది. కనుక చమురును శుద్ధిచేసే ఏర్పాట్లు తగినంతగాచేసి దిగుమతులు తగ్గించడం ప్రభుత్వ విధానం. ప్రస్తుత క్లిష్ట స్థితిలో ప్రభుత్వానికి ప్రయివేటు చమురు సంస్థల ఇస్తున్న సహకారం ప్రశంసించ తగినది."

"ప్రాక్పశ్చిమదేశాలు రెండూ భారత్‌కు పెట్రోలియం నరుకులు సప్లయి చేస్తూనే వున్నవి. కిరోసిన్, ఫర్నేస్ ఆయిల్ మరింతగా రష్యానుంచి తెప్పించుకునే పద్ధతి ఇటీవల జరిగింది కూడాను. చమురు పరిశ్రమ విస్తరణానికి రుమేనియా టెక్నీషియన్లు ఇస్తున్న సహాయం లభినందించదగినది."

"వాడకందారుల అవసరాలను తీర్చడంలో శ్రద్ధగా సేవనేయుమని సిబ్బందికి నా విజ్ఞప్తి."

రాజధాని వార్తలు

విద్యాసాంస్కృతిక సంఘం వార్షికోత్సవం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిశంబర్ 16 : ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంఘం, విద్యా క్షేత్రకెట్, వార్షికోత్సవం గత మంగళవారంనాడు సంజీవయ్యబాబులోని డి. పి. బి. ఆఫీసు ఆవరణలో జరుపబడింది. జాయింట్ డి.పి.ఐ. శ్రీ ఎలీ. బుల్లయ్య అధ్యక్షతవహించారు.

మాట్ డైరెక్టర్లు, డా. పి. ఎస్. రెడ్డి, డా. ఎస్. రాంలాల్ చిత్రపటాలను డి. పి. ఐ, డా. ఎ. సి. వామనరావు ఆవిష్కరించారు.

డా. వామనరావు తమ ప్రసంగంలో డా. రెడ్డి, డా. రాంలాల్‌కు జోహార్లర్పించారు.

సంఘం నిర్వహించిన ఆటలపోటీల్లో గెల్చినవారికి డా. వామనరావు బహుమతులు పంచిపెట్టారు. కార్యదర్శి, శ్రీ పి. రామచంద్రరెడ్డి వందనసమర్పణ కావించారు.

చిన్న వార్తాపత్రికల సమావేశం

హైదరాబాదు, డిశంబరు 16 : ఆంధ్రప్రదేశ్‌లో జనవరి 26, 1963, న హైదరాబాదులో చిన్న వార్తాపత్రికలు, పత్రికలవారి సమావేశాన్ని జరుపనున్నది.

రక్షణనిధికి ఒకరోజు ఆర్జన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 14: నల్గొండ జిల్లా ప్రజాసంబంధ విభాగం తాలూకా బృందం తమ ఒకరోజున సంపాయించే ఆర్జనను ప్రతినెలా రక్షణ నిధికి ఇస్తామని తెలియజేస్తున్నారు.

ప్రభుత్వందగ్గరనుంచి డబ్బు పుచ్చుకోకుండా చైనా దురాక్రమణను ఖండించే నుంచో రెండు ప్రదర్శనలు ఇవ్వడానికి గూడా వీరు నిర్ణయించుకున్నారు.

ఆర్ట్స్‌కాలేజి విద్యార్థుల ఉద్యమం

హైదరాబాద్, డిసెంబర్ 14 : సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు ఉన్నిదుస్త

జాతీయ రక్షణనిధికి ప్రాపిడెంటుఫండు హెచ్చింపు

మద్రాసు ప్రభుత్వం ఆలోచన: అత్యవసర పరిస్థితి తీరగానే ఆమొత్తం వాపసు

మద్రాసు, డిశంబరు 16: దేశరక్షణ నిమిత్తం ప్రభుత్వం జరుపుతున్న కృషిని బలపరిచేందుకు వీలుగా మద్రాసు ప్రభుత్వం తన క్రింద పనిచేస్తున్న ఉద్యోగుల దగ్గరినుండి మామూలు కన్నా అధికం ప్రావిడెంటు ఫండును వసూలు చెయ్యాలన్న విషయాన్ని గురించి ఆలోచిస్తున్నదని రాష్ట్రఆర్థికమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు మదురలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వెల్లడి చేశారు.

మామూలు ప్రభుత్వోద్యోగులు చెల్లిస్తున్న ఈ ప్రావిడెంటుఫండుకాక, శత్రుకొత్త ఏర్పాటు ప్రకారం వారి ఈ జీతంలో కొద్ది మాత్రపు శాతాన్ని ఇట్లా వసూలు చెయ్యాలని ఆలోచన జరుగుతున్నదని, అయితే ఆ విషయంలో ఇంకా నిర్ణయం ఏమీ జరగలేదని శ్రీ భక్తవత్సలం అన్నారు.

ఈ విషయంలో నిర్ణయాన్ని చేసేముందు ప్రభుత్వం ప్రభుత్వోద్యోగుల సంఘాల తాలూకు ప్రతినిధులను కలుసుకొని సూటాడుతుందని ముఖ్యంగా వెలకు రు 100 లోపు జీతాన్నివుచ్చుకుంటున్నా ఉద్యోగుల ప్రతినిధులతో ఈ విషయమై చర్చించిగాని తన నిర్ణయాన్ని ప్రకటించదని ఆయన విశదం జేశారు.

"మొత్తం ఈ డిశంబరు నెలలోగా ఈ విషయంపై నిర్ణయం జరగవలసివుంది. అట్లా జరిగితేనే 1963 జనవరి నుంచి ఈ పథకం అమలులోకి రావడం సాధ్యం అవుతుంది" అన్నారు.

[illegible] ముందే తమ్ము కలుసుకొని కొంత మంది ప్రభుత్వోద్యోగం ప్రతినిధులు తమ మామూలు ప్రావిడెంటునందు విరాళం కన్నా రు శాతం అధికంగా రక్షణ కృషి నిమిత్తం ఇవ్వ వలసిందిగా కోరి ఇచ్చారని, అట్లాగే పోలీసు ఉద్యోగులు. పోలీసులు గూడా చెప్పి వున్నారని శ్రీ భక్తవత్సలం వెల్లడించేశారు. ఇందులోవున్న విషయమల్లా 100 రూపాయలలోపు జీతం తీసుకుంటున్నవాళ్ల విషయంలోనే వుంది. పోలీసులలో 100 రూపాయలలోపు జీతగాళ్లు వెలకు రు 3 లు కొట్టున తమ ప్రావిడెంటుఫండు విరాళాన్ని అధికం చేసుకోదానికి సంసిద్ధులను వెల్లడించారు" అన్నారు.

మద్రాసు ప్రభుత్వం ఈ పథకం ప్రకారం ఈ అధికభాగం అత్యవసర పరిస్థితి వున్నంత కాలమేకాక, ఆ తర్వాత ఇంకో సంవత్సరం వరకు గూడా అమలులో వుంటుంది. అత్యవసర పరిస్థితి ముగియగానే, అధికంగా చెల్లించిన ఈ మొత్తాన్ని తిరిగి ప్రభుత్వం ఉద్యోగులకు వాపసు చేస్తుంది. ఇట్లాగ ఏ ఉద్యోగి అయినా రాజీనామా చేస్తే, అతను అంతవరకు కట్టిన అధిక మొత్తాన్ని కలిపి, అతని ప్రావిడెంటుఫండు మొత్తాన్నిచ్చివేయడమవుతుంది, అని శ్రీ భక్తవత్సలం అన్నారు.

రక్షణనిధికి వెంకట రమణ పాఠశాల విరాళం

మద్రాస్, డిసెంబర్ 14 : పెరంబూరులోని వెంకటరమణ తెలుగు హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు విద్యార్థులు, సిబ్బంది, విద్యార్థులు కలిసి జాతీయ రక్షణ నిధి క్రింద రు. 60 లు మద్రాసు ప్రభుత్వ ముఖ్యమంత్రికి అందజేసినట్లు పాఠశాల మేనేజరు శ్రీమతి ఎస్. సుభద్రమ్మ తెలియజేస్తున్నారు. ఇందులో రు. 20.62 లు మేనేజర్లు, సిబ్బంది ఒకరోజు జీతము రు. 21.78 లు, విద్యార్థులు రు. 17.60 ఇచ్చారు.

ఆల్లాడుపల్లి పాఠశాల విద్యార్థుల విరాళం

మద్రాసు, డిసెంబరు 13 : కడపజిల్లా, ప్రొద్దుటూరు తాలూకా, అల్లాడుపల్లి పంచాయతీసమితి పాఠశాల విద్యార్థులు జాతీయ రక్షణ నిధికి విరాళంగా రు. 15—15 న. పై. లు 'ఆంధ్రపత్రిక' కార్యాలయానికి మనియార్డరు ద్వారా పంపారు. ఈ మొత్తమును రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ వారికి మనియార్డరు ద్వారా పంపడమైనది.

జవాన్లకు దుప్పట్లు. దిండు గలీబులు రాజమండ్రి బ్రాంచి రెడ్ క్రాస్ సంఘం వితరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి(

రాజమండ్రి, డిసెంబరు 14 : పరిహద్దున చైనావారితో యుద్ధము చేస్తున్న జవాన్ల ఉపయోగార్థం భారత రెడ్‌క్రాస్ సంఘం రాజమండ్రి బ్రాంచివారు వెయ్యి రూపాయల విలువచేసే దుప్పట్లు, పరుపులపై పరుచుకునే గుడ్డలు, దిండు గలీబులు విరాళంగా యిచ్చారు.

స్థానిక ప్రభుత్వ ఆర్ట్సుకాలేజి అథెలిటిక్ సంఘంవారు రెండవదఫాగా తమ నిధినుండి పారు. 8 వేలు భారత రక్షణ నిధికి విరాళంగా యిచ్చారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 14: కేంద్ర ప్రభుత్వం ప్రకటనల, ప్రచారశాఖకు, జాతీయ రక్షణకృషి ప్రచారోద్యమం సాగించటంలో సలహాలిచ్చి, సహాయపడేందుకు సమాచారశాఖ మంత్రి గోసాలరెడ్డి అధ్యక్షుడుగా ఒక సంఘం నియమితులు అయ్యింది.

కత్తెర రు 216 లు చేతిరుమాల్ 20 రక్షణనిధి నిమిత్తం వేలం

విజయవాడ, డిసెంబరు 14 : శ్రీకాకుళ జిల్లా పర్వకోట పంచాయతీసమితి భవన ప్రారంభోత్సవ సందర్భంగా రిబ్బన్ కత్తిరించేందుకు ఉపయోగించిన కత్తెరను రక్షణ నిధికిగాను వేలం చేయగా రు. 216 లకు పాయింది.

ఈ సందర్భంగానే శ్రీకాకుళం జిల్లా కలెక్టరుకు బహూకరించిన ఒక చేతిరుమ్మను వేలం చేయగా 70 లకు అమ్ముడుపోయింది.

రక్షణనిధికి టైప్‌రైటర్ విరాళం

విజయవాడ, డిసెంబరు 15 : జాతీయ రక్షణ నిధికి శ్రీ బబ్బూరి వెంకటయ్య ఒక టైపురైటరును విరాళంగా యిచ్చారు. దీనిని విజయవాడ కేంద్ర రక్షణ నిధి సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ వేలం చేయగా రు. 375 లకు అమ్ముడు పాయింది.

విజయవాడ కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్‌వారికి రక్షణ నిధికి మూడవ దఫా విరాళంగా తమ కాతాదారుల నుండి రు. 752—14 న. పై. ల మొత్తం చేరింది.

సహాయ నర్సులు : మూడు మాసాల శిక్షణ తరగతులు

న్యూఢిల్లీ, డిశంబరు 15 : రాజధాని నగరంలోను, రాష్ట్రాల్లోను సహాయ నర్సులకు మూడు మాసాల శిక్షణ తరగతులు నేడు ప్రారంభమైనాయి.

నర్సింగ్‌కు సంబంధించిన ప్రాథమిక విషయాల్లో శిక్షణ యివ్వటానికి ఈ తరగతులు ఉద్దేశించి బడ్డాయి.

ఈ కోర్సు ముగిసినపిమ్మట సహాయనర్సులు ఆస్పత్రుల్లో చేరినప్పుడు, శిక్షణ పొందిన నర్సులు సైన్యంలో ఉద్యోగాలకు వెళ్తారు.

జావాలో భారత కాన్సుల్ మృతి

కారణాలు చెప్పటానికి అధికారుల విముఖత

జకార్తా, డిశంబరు 16 : భారతన్యాయవాది ప్రతినిధి శ్రీ సంపూర్ణసింగ్, విస్తృతదయం తూర్పు జావాలోని సురబయాపట్టణ గృహంలో మరణించినట్లు యిక్కడి భారత రాయబార ప్రతినిధి ఒకరు నేడు ధృవపరిచారు.

శ్రీ సింగ్ గృహాన్ని యిప్పుడు పోలీసులు కాపలాకాస్తున్నారని, ఆయనమృతికి కారణాలను వెల్లడించటానికి అధికారులు సుముఖంగాలేరని అం రా వార్తాసంస్థ ప్రకటించింది.

అరవిందదేవ్ గల్లంతు.?

లాసాలోని భారత కాన్సుల్ జనరల్

గాంగ్టక్, డిశం 15: డిశంబర్ 12 న లాసానుంచి గాంగ్టక్ బయలుదేరిన లాసాలోని భారత కాన్సుల్ జనరల్ (వ్యాపార ప్రతినిధి) శ్రీ అరవిందదేవ్‌యింకా యిక్కడికి చేరుకోలేదు.

శ్రీదేవ్ నిన్ననే యిక్కడికి రావలసింది.

శాస్త్రీయ విద్యలకు, ఎన్.సి.సి. శిక్షణకు అధిక ప్రాముఖ్యం

విద్యావిధానంలో మార్పులకు మద్రాసు ప్రభుత్వం ఆలోచన

మద్రాసు, డిశంబర్ 16 : వచ్చే ఏడాది నుంచి విద్యావిధానాన్ని కొంత సంస్కరించి, అందులో శాస్త్రీయ విద్యల అధ్యయనానికి, ఎన్. సి. సి. శిక్షణకు అధిక ప్రాముఖ్యాన్ని ఇచ్చే పద్ధతులను ప్రవేశపెట్టాలని మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ భక్తవత్సలం మధురలో మాట్లాడుతూ వెల్లడిచేశారు.

ఇప్పటి క్లిష్టపరిస్థితిలోనేగాక, మామూలు పరిస్థితులలోకూడా ఈ మార్పులు ఇట్లా నిలిచివుండేట్టు చూడటమే ప్రభుత్వం ఆశయమని ఆయన విశదంచేశారు.

ఈ విషయమై నిన్న తాను మద్రాసులో వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ళతోను చర్చలు జరిపి వున్నానని గూడా చెప్పారు. యుద్ధంవల్ల విద్య దెబ్బతినరాదని అన్నారు.

సోవియెట్ అట్లాస్‌పై నిషేధం

మద్రాసు, డిసెంబరు 16 :—జమ్మూ కాశ్మీర్‌లో అధిక భాగాన్ని, నేపాలు పూర్తిగాను చైనాలో భాగాలుగా చూపిస్తున్నందువల్ల సోవియట్ ప్రచురించిన అట్లాస్‌ను భారత ప్రభుత్వం నిషేధించింది. అట్లాస్‌లోనివారు ప్రకటించిన సమాచారాలు

కలప రవాణా ఇబ్బందులు

మద్రాసు, డిశంబరు 16 : పెద్దపల్లి జంక్షనుకు రైల్వేద్వారా రవాణాకు వీలుకుంటున్నందువల్ల కొన్నిచిక్కులు ఏర్పడుతున్నాయని, దానిని రవాణా చెయ్యాలంటే ప్రత్యేక రకమైన వాగనులు కావలసివస్తున్నాయని, ఆ వాగన్‌లు ఇప్పుడు అభ్యంతరపడం కష్టం గనుక, వ్యాపారులు కలపను ముక్కలుచేసి బట్వాడాచేస్తే, ఈ ఇబ్బంది చాలావరకు తీరుతుందని దక్షిణరైల్వే అధికారులు ఒక ప్రకటన వేశారు.

విశ్వభారతి స్నాతకోపన్యాసం నెహ్రూ యిచ్చే సూచన

న్యూఢిల్లీ, డిశం 15: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, డిశంబర్ 23 న శాంతి నికేతన్‌పద్ద విశ్వభారతి స్నాతకోపన్యాసం యివ్వవచ్చునని తెలుస్తున్నది.

ఈనాందార్లకు పరిహారం

సమగ్రచట్టం వచ్చేవరకు నిలుపుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 14 : హైదరాబాద్ ఈనాముల రద్దు చట్టమును, ఆంధ్ర ఈనాముల రద్దు చట్టమును సమన్వయం చేసే ఉద్దేశ్యము ఉన్నందున హైదరాబాద్ ఈనాముల రద్దు చట్టము క్రింద నిబంధనలు చేయలేదని రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నిన్న శాసనసభలో చెప్పారు.

ఈ సమన్వయం కార్యక్రమం పూర్తి అయ్యేవరకు పరిహారగనుల చెల్లింపులు సంబంధించిన షరతులను నిలిపి ఉంచినట్లు రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రరావు దేశపాండే చెప్పారు.

ఆకౌంటెంటు జనరల్ కార్యాలయంనుండి నాలుగు సంవత్సరాల తాలూకు పరిహారము పత్రాలు పొందే సదుపాయము విధానమును సులభము చేసినందున రుసుములదారులు నిరాశములో పరిహారము పొందగలుగుచున్నారన్నారు.

తెలంగాణా ప్రాంతములో అయిదు నుంచి పదేళ్ల వరకు సక్రమంగా ఇస్తుకడుతూ సేరీ, సావరం భూములో ఉన్నవారికి ప్రభుత్వ బుణాలు పొందుటకు వీలుగా పట్టాలు ఇస్తారా అని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అడిగారు.

రెవిన్యూమంత్రి సమాధానము ఇస్తూ తెలంగాణాలో సేరీ, సావరం భూములు హైదరాబాద్ ఈనాముల రద్దు చట్టము క్రిందకు వస్తాయని అన్నారు. చట్టములోని శిక్షన్ 3 (1) క్రింద ఈనాములు రద్దు అయినాయనీ, ఈనాందార్లకు, ఇతర భుక్తందార్లకు పట్టాలు యిచ్చే విషయం నిలిపిఉంచబడిందని రెవిన్యూ మంత్రి తెలియజేశారు.

కడపలో ఝామనివారణ పనులు

శ్రీ వెంకటరెడ్డి ప్రశ్నకు సమాధానముగా కడపజిల్లాలో ఝామనివారణ పనులకు 1960—61 లో రు. 13,30,000 లు కేటాయించినట్లు అందులో రు. 10,34,409 ఖర్చు అయినట్లు రెవిన్యూ మంత్రి తెలియజేశారు.

గోదావరి లంక భూములను పట్టాల ద్వారా భూమి లేనివారికి ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వముముందు లేదని రెవిన్యూమంత్రి తెలియజేశారు.

సింహళ వామపక్ష పత్రిక విమర్శ

కొలంబో, డిశంబరు 16 :

"తటస్థ రాజ్యాన్ని (భారతదేశం) పాదక్రాంతం చేసుకునేందుకు సామ్యవాదదేశం (చైనా) ఒక దశలో సాయుధ దాడి చేసిందని హామపక్ష వారపత్రిక ట్రిబ్యూన్ ఈవేళ సంపాదకీయంలో అంగీకరించింది.

"చైనా యుద్ధవిరమణచేసి ఉపసంహరించుకుంటున్నంత మాత్రాన అసలు ఈ వివాదం పెద్దపెట్టున సాయుధ సంఘర్షణగా మారటానికి కారణాలుఏమిటో పరిశీలించవలసిన అవసరం తీరిపోదు" అని ఈ పత్రిక పేర్కొన్నది.

వివాదాస్పద హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించేందుకు భారతదేశం సుముఖంగా ఉండటం ప్రధాని శ్రీ నెహ్రూ చేసిన సూచనపట్ల ఈ పత్రిక హర్షం వెల్లడించింది. ఈ సూచనను పరిశీలించటం అవసరమని కూడా పేర్కొన్నది.

కేంద్ర వ్యవసాయమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబరు 14: కేంద్రప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు ఇటీవల మహారాష్ట్రలో ఈనెల ఆరవ తేదీనుండి పరిశీలించేందుకు, ఆంధ్ర, మద్రాస్, మైసూరు రాష్ట్రాలలో పర్యటించబోతున్నారు.

మద్యనిషేధం రద్దుకు మొరార్జీ విముఖత

హైదరాబాదు. డిశం 16: మహాత్మా గాంధీ ప్రారంభిక సూత్రాలను నిర్మించి దేశం ప్రస్తుత అవాంతర పరిస్థితిని ఎదుర్కొనజాలదని కేంద్ర ఆర్థిక మంత్రి, శ్రీ మొరార్జీదేశాయ్ నేడు వెల్లడిచేశారు.

నేటి సాయంత్రం శాసనసభ్యుల్లో హోల్గా మహాత్మాగాంధీ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ వారు మద్యనిషేధం రద్దును గురించి ఆంధ్రప్రదేశ్ అదితరులొట్ల మాటలు వినవస్తున్నాయని ఇటువంటి అడ్డదారులను లొక్కిన మనం అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనలేమని వారు తెల్పారు.

హిందూ-ముస్లిం సమైక్యత, గ్రామ పరిశ్రమల అభివృద్ధి, అస్పృశ్యతా నివారణ, మత్తుపానీయాల నిషేధం ఈ నాలుగుగాంధీజీ బోధించిన ప్రాథమిక సూత్రాలని వాటిని విస్మరిస్తే మనకు త్వరలో పతనం తప్పదని వారు హెచ్చరించారు.

సత్యం, అహింస సిద్ధాంతాలను కూడా గాంధీజీ బోధించారు కాని దేశంపై శత్రువు దాడి జరిపినప్పుడు ఆయుధాలను చేపట్టి దేశాన్ని రక్షించుకోవాలని గాంధీజీ విన్నవించారని శ్రీ దేశాయ్ తెల్పారు.

గాంధీజీ అసాధారణ వ్యక్తిత్వం కలవారని వారు భారతీయులు పోగొట్టుకున్న ఆత్మగౌరవాన్ని తిరిగి వారిలో నింపటాన్నిబట్టి దేశాన్ని బలపరిచారని శ్రీ దేశాయ్ వారికి జోహార్లర్పించారు.

దేశవ్యాప్త సైనికశిక్షణ: ధేబర్ విముఖత

అహింసాయుత పోరాటం సాగాలని సూచన

సేవాగ్రాం, డిసెంబర్ 15 : చైనా దురాక్రమణ నెదుర్కోవడానికి తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించే నిమిత్తం నే డిచట సర్వ సేవా సంఘం అధ్యక్షులు శ్రీ మన్‌మోహన్ చౌధురి అధ్యక్షతన ఒక సమావేశం ప్రారంభమయినది. 50 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ ధేబర్ ప్రసంగిస్తూ దేశమంతటా సైనిక శిక్షణ ఇవ్వాలన్న ప్రస్తుత వాదన తమకు నచ్చదన్నారు. ఇలా సైనిక శిక్షణ గురించి నొక్కి నొక్కి చెప్పడం చివరకు అసలుకే ప్రమాదకరం కావచ్చునని తమ సందేహం వెల్లడించారు. అస్సాం ప్రజలు అహింసాయుత పోరాట చర్యలకు విముఖులు కారని, వారికి సరియైన నాయకత్వం లభించాలని సూచించారు. దేశమంతా తమ వెనుక నిలవిఉన్నదన్న భావం సరిహద్దు ప్రజలలో కలగాలని, భూటాన్— సిక్కిం ప్రజలలో కూడా ధైర్యం, విశ్వాసం కలిగించాలని కోరారు. నేపాల్‌తో స్నేహ సంబంధాలు మరింత వృద్ధి చేసుకోవాలన్నారు. పాకిస్తాన్ నుంచి అస్సాంకు వలస వచ్చిన ముస్లింలు కొంత గందరగోళానికి అవకాశం ఉన్నదని, అయితే ఆ రాష్ట్ర ముస్లింలు మాత్రం తలిమా భారతదేశంతోపాటే యుద్ధ కృషికి అండగా ఉండగలరని వివరించారు.

గాంధీనిధి చెయిర్మన్ శ్రీ జి. రామచంద్రన్ మాట్లాడుతూ ప్రభుత్వ సాయుధ చర్యలను బలపరచేవారు అహింసాయుత పద్ధతిలోనే భావించబడరని స్పష్టంచేశారు.

గుంతకల్లు కాలువ నిర్మాణం

ఎగువ కాలవ పథకం రెండవదశలోనే

హైదరాబాద్, డిసెంబరు 14 : తృతీయ ప్రణాళిక కాలంలో తుంగభద్ర ఎగువకాల్వ క్రింద గుంతకల్లు కాలవ నిర్మాణము చేపట్టదలచలేదని ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నిన్న శాసనసభలో శ్రీ ఆదినారాయణరెడ్డికి చెప్పారు.

ప్రస్తుతము మొదటి దశ అంచనాలు మార్పులు చేయాలని అంటున్నారు, అయితే సుంకేసుల్ల బాణ కేసు తేలకపోవటమే. సుంకేసుల్ల బాణ రెండవ దశలో చేర్చబడింది. ఈ దశ మామూలు ప్రణాళికలో అమలుజరిగే అవకాశము లేదని అన్నారు.

జమ్మూకాశ్మీర్ పరిష్కారానికి మార్గంకోసం

పాకిస్తాన్‌లోకాశ్మీరులోయలో పరిస్థితిపై ప్రజలలో ఆశాభావం

శ్రీనగర్, డిసెంబరు 16 :

చిరకాలంగా వున్న కాశ్మీర్ సమస్యకు "ప్లెబిసైట్" ఒక్కటే పరిష్కారమార్గం కాదని పరిశీలకులు భావిస్తున్నట్లు ఇటీవల కొన్ని సూచనలు కనపడ్డాయి.

జనవాక్య సేకరణే సమస్యపరిష్కారానికి ప్రాతిపదిక అనే ఐక్యరాజ్యసమితి తీర్మానాలకు పాత అధికారులు కొందరు పునరుద్ఘాటిస్తున్నా ప్రజలలో చురుకైన విజ్ఞులైనవారు ప్లెబిసైట్ ఒక్కటే మార్గం కాదంటున్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ మొన్న కరాచీలో విలేకరులతో గట్టిగా మాటాడుతూ ప్లెబిసైట్‌కుకాక, ఏ వ్యాయమైనా గౌరవప్రదమైన పరిష్కార ప్రతిపాదనైనా పరిశీలించేందుకు తాము సిద్ధమేనని చెప్పి వుండడం గమనార్హమని పరిశీలకులు అంటున్నారు.

ప్లెబిసైట్ తప్ప తక్కిన పరిష్కార మార్గాలన్నింటిగురించి పాకిస్తాన్‌లోని కాశ్మీర్ వ్యవహారనిపుణులు పరిశీలిస్తున్నట్లు అధికారవర్గం ద్వారా తెలియవచ్చింది.

ఒక పరిష్కారమార్గం కాశ్మీర్ విభజనం. సమస్యను సంబంధించిన మూడుపక్షాలు భారత్, పాకిస్తాన్, కాశ్మీర్ ప్రజలు—ఇందుకు అంగీకరించగలరను కొంటున్నారు.

ఒకవేళ ఈ పరిశీలనలు జరుగుతున్నా డిసెంబరు 26 వ తేదీనుంచి రావల్పిండిలో మంత్రులస్థాయిలో ప్రారంభమయ్యే భారత్ పాకిస్తాన్ సమావేశంలో కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారంవుండాలని మొదట్లో కోరవచ్చు. కొద్దిపాటి మార్పులకు సమ్మతించి భారత్ ఏదైనా ఎదురు ప్రతిపాదన చేస్తే దానిని పాకిస్తాన్ తప్పక త్రోసి వేస్తుందట.

ముందు భారత్ ప్రతిపాదన లేవో తెలుసుకొని కాని పాకిస్తాన్ తన ప్రతిపాదనను బైటపెట్టదనుకొంటున్నారు.

ఆజాద్‌కాశ్మీర్ వాయుకులు సలుగురు చేసిన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పాశ్చాత్య రాజ్యాల రాజకీయవేత్తలు పరిశీలిస్తున్నారు. ఆ ప్రతిపాదన లివి :

(1) పాకిస్తాన్, భారత్‌లలో ఏదో ఒకదానిలో చేరడం విషయమై కాని, లేదా స్వతంత్రంగా వుండడంపై కాని జమ్మూ కాశ్మీర్‌లో 'ప్లెబిసైట్' తీసుకోవాలి.

(2) మొత్తం రాష్ట్రానికి ఏకాయకి స్వాతంత్ర్య మివ్వాలి.

(3) పాకిస్తాన్, భారత్‌లకు కాశ్మీర్ రక్షణ విదేశ వ్యవహారాలపై సమిష్టి ఆధ్యక్షం వుండే ఏర్పాటు.

(4) హిందువులు అధికసంఖ్యాకులైన జమ్మూ భారత్‌కు. గిల్గిత్. హుంజాలోనివారు వాయువ్యప్రాంతం పాకిస్తాన్‌కు వెళ్లేందుకు ఇష్టపడుతున్నప్రాంతం స్వతంత్రంగా వుండేందుకు ఏర్పాట్లుచెయ్యడం.

ఆజాద్ కాశ్మీర్‌పై కూడా చర్చ జరగాలి

బక్షి స్పష్టీకరణ

జమ్మూ, డిసెంబర్ 15: భారత్ పాకిస్థాన్‌మధ్య జరుగగల సంప్రతింపులలో "ఆజాద్ కాశ్మీర్"గా చలామణి అవుతున్న ప్రాంతంకూడా ప్రస్తావనకు రాదగునని కాశ్మీర్ ప్రధాని బక్షిఘులాం మహమ్మద్ నేడిక్కడ ఒక బహిరంగసభలో వక్కాణించారు.

పాకిస్తాన్‌తో సంప్రతింపులను భారత్ ఎల్లప్పుడూ వాంఛిస్తునేవున్నదనీ, అయితే పరిష్కారాభిలాషతో ప్రాథమిక లక్ష్యాలనే విస్మరించరాదని అన్నారు.

భారత్ మతాతీత స్వరూపం ఉపాదాలని నొక్కి వక్కాణించారు.

1947 లో కాశ్మీర్ భారత్‌లో విలీనమైనదని, ఇక దానికి తిరుగులేదని వాక్రుచ్చారు. కాశ్మీర్‌లో జనవాక్య సేకరణకుగాని, కాశ్మీర్ విభజనగాని ఎన్నటికీ జరగదన్నారు.

పాకిస్తాన్‌లో భిక్షు గురుద్వారాల విషయమైకూడా భారత్ - పాకిస్తాన్ చర్చలలో ప్రస్తావనకు రావాలని పార్లమెంటులోని బడ్జెట్ సమావేశాలలో ఆయన ప్రకటించినట్లు తెలియవచ్చింది.

పాకిస్తాన్ పరిపాలనకు వాలుగుమైళ్ళ దూరంలోకల రణవీరసింగ్‌పురాలో ఒక బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ 1947 లో దురాక్రమణ జరిపిన ఉత్తరపశ్చిమపు ప్రాంతం కొంత 'తాకట్టు'పెట్టి కాశ్మీర్ నలిపాద్దులోని మరికొన్ని ప్రాంతాలలో (సాకార్కు, లడక్) చైనా స్థావరాలు నెలకొల్పుకొనేందుకు పాకిస్తాన్ యిస్తులు కుట్రపన్నుతున్నదన్నారు.

పాకిస్తాన్ ఎత్తుగడలు

కరాచీ, డిసెంబర్ 17 : అగ్నేయఆసియా రక్షణస్థానకర్తలు, ఉత్తరఅట్లాంటిక్ రక్షణ వ్యవస్థలోను సభ్యత్వంకల పాకిస్తాన్ కాశ్మీర్ ప్రజలకు స్వయంనిర్ణయ హక్కు ఇవ్వడంలో ఆలస్యాన్ని చైనావిషయంలో పడడం అర్థంచేసుకోగలమని కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ ఘులాంఉహమ్మద్ నిన్న విమర్శించారు.

పాకిస్తాన్ పరిపాలనకు వాలుగుమైళ్ళ దూరంలోకల రణవీరసింగ్‌పురాలో ఒక బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ 1947 లో దురాక్రమణ జరిపిన ఉత్తరపశ్చిమపు ప్రాంతం కొంత 'తాకట్టు'పెట్టి కాశ్మీర్ నలిపాద్దులోని మరికొన్ని ప్రాంతాలలో (సాకార్కు, లడక్) చైనా స్థావరాలు నెలకొల్పుకొనేందుకు పాకిస్తాన్ యిస్తులు కుట్రపన్నుతున్నదన్నారు.

రాజలక్ష్మీ ప్రొడక్షన్స్ వారి
శక్తి సంబంధం చిత్రం
మీరు మళ్లీమళ్లా చూసి తీరాలి!

ప్రిసిడెంట్ & పగోడా వయారిరులు
పెప్పిబుల్ హేరాయిల్, స్నో, టాల్కమ్ పౌడర్, పర్‌ఫ్యూమ్డ్ క్యాప్రాయిల్ & పసిమళ ద్రవ్యములు.
బహుమానము
ఉచితము
మీకు కావే ఒక్కొక్క ప్రిసిడెంట్ & పగోడా వయారికంతో ఒక్కొక్క అందమైన 1963 ఆంధ్రపత్రిక వారి క్యాలండర్ బహుమానముగా ఇవ్వబడును. 10 రకములైన సుందరమైన క్యాలండర్లు కలవు. దానిలో మీకు ఇష్టపడే ఏ క్యాలండరైనను ఎంచుకొనవచ్చును.
శ్రీ రఘోత్ ట్రేడింగ్ కంపెనీ మద్రాసు-1.
EP-RTC-4

హ్యూలెట్స్ మిక్స్చర్
వాడి వెంటనే విముక్తి పొందండి

విరక్తిని పోషించుకోడమేగాక ఇంటివని కూడా చేస్తూ మీరు కష్టమైన రెండు బాధ్యతలను ఒకేసారి నిర్వహిస్తున్నారు. అలాంటప్పుడు అజీర్ణంవల్ల మీ దినచర్య చేసుకోలేక బాధపడడం దేనికి? హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకోండి. అది త్వరగా శాశ్వతమైన నివారణ నిస్తుంది. అది జీర్ణకోశం లోపలి భాగమున సురక్షితమైన పూతగా నేర్పడి ఆందలి చిరాకు కల్గించు అమ్లసారములను విస్తారము చేసి ఆహారం సక్రమంగా జీర్ణమగుటకు తోడ్పడును. హ్యూలెట్స్ మిక్స్చర్ పిల్లల జీర్ణాశయ బాధలకు బాగా పక్కగా పనిచేస్తుంది. అధికంగా వాడవలసివుంటుంది వల్ల మందు చేర్చిన హ్యూలెట్స్ మిక్స్చర్‌ను తీసుకోండి. హ్యూలెట్స్ మిక్స్చర్ జీర్ణశక్తికి తోడ్పడును.
ఎ.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/A సైదాపేట వాయకన్ వీధి. మద్రాసు-3
IWT/CJH-1930

బ్యాటరీ అయిపోయిందా?

ఫిలిప్స్ బ్యాటరీ చార్జరుతో
మళ్లీ శక్తిని చేకూర్చండి
బ్యాటరీ చాలా కాలం పనిచేస్తుంది
PHILIPS
సులభంగా వాడవచ్చును! పూర్తి గ్యారంటీ!
ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్
ఫిలిప్స్ బ్యాటరీ చార్జర్లు మీకు శ్రమలేకుండా తోడ్పడును. అవి అనేక రకాలలో లభిస్తున్నాయి. స్వంత కార్లున్నవారికి ఆటోమేటిక్‌గా పనిచేసే 'లైట్ డ్యూటీ' చార్జరు. చాలా కార్లు, లారీలున్నవారికి 'మీడియం డ్యూటీ' చార్జరు. గేరేజులు, పట్రోలు పంపులు ఉన్నవారికి 'హెవీ డ్యూటీ' చార్జరు బాగా పనికివస్తాయి.
IWTP 6107

విద్యాసంస్థలను పార్టీ రాజకీయాలకు దూరంగా ఉంచాలి

ప్రొ॥ సుబ్రహ్మణ్యాఅయ్యర్ ఉద్బోధ: వారణాసీయ సంస్కృత విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

(స్వకీయ విలేఖరి)

వారణాసి, డిశంబరు 16 : విద్యా సంస్థలను పార్టీ రాజకీయాలకు, ముఠా తత్వాలకు దూరంగా వుంచాలి' అని లక్నో విశ్వవిద్యాలయ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్య అయ్యర్ నేడిక్కడ చెప్పారు.

వారణాసీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్థ స్నాతకోత్సవం సందర్భంగా ఉపన్యసిస్తూ విద్యార్థులు క్రమశిక్షణాబద్ధమైన జీవితాన్ని అలవరచుకోవడం అవసరమని శ్రీ సుబ్రహ్మణ్య అయ్యర్ నొక్కి వక్కాణించారు. విశ్వవిద్యాలయాల అధికారులకు-ఉపాధ్యాయులకు, అధికారులకు-విద్యార్థులకు ఉపాధ్యాయులకు - విద్యార్థులకుమధ్య మహ్మద్భావ, ముందాలని, అది లేకపోతేవిద్యాసంస్థలు సరిగా వుండవని ఆయన అన్నారు.

విశ్వవిద్యాలయం అధ్యక్షుడు, గవర్నర్ అయిన శ్రీ బిశ్వనాథదాస్ నేటి ఉదయం యిక్కడకు వచ్చారు. కాని అస్వస్థతగా వున్నందున స్నాతకోత్సవానికి హాజరుకాలేకపోయారు.

శాస్త్రి, ఆచార్య మొదలైన పట్టములను 515 మంది విద్యార్థులకు ప్రదానం చేశారు. పరీక్షలలో ఎక్కువ మార్కులు త